నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
ఆదివారం 30 జూలై 2023

31న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 31వ తేదీన ములుగు రోడ్డులోని హనుమకొండ జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం మల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .వైడల్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ సంస్థలో సి ఎన్ సి మిల్లింగ్ ఆపరేటర్ 30 ఉద్యోగాలు, క్వాలిటీ ఇన్స్పెక్టర్ 30 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 18-30 వయసు కలిగి ఐటిఐ ,డిప్లమో, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు రూ12 వేల నుంచి 25 వేల వరకు జీతం చెల్లిసారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు 98488 95937 నెంబర్ లో సంప్రదించాలని మల్లయ్య సూచించారు.

సర్వం కోల్పోయిన పేదలను ఆదుకోవాలి

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-వరంగల్

భారీ వర్షాల వల్ల సర్వం కోల్పోయిన పేదలను వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన వరంగల్ నగరం జలమయంతో నిండిపోవడంతో లోతట్టు ప్రాంతాలు, పేదలు నివ సించే కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇంట్లో బియ్యం,ఆహార ధాన్యాలు అన్ని కొట్టుకుపోయాయని, నిలువ నీడలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వారికి తక్షణ సాయంగా రూ.14 వేలు ప్రభుత్వం అందించాలన్నారు. పేదలకు ప్రభుత్వం పక్కా ఇళ్ల నిర్మించి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు విద్యుత్తు పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

భద్రకాళికి గండి



ఎఫ్‌టీఎల్‌లోనే ఫోర్‌షోర్ బండ్..
నిబంధనలకు సర్కార్ పాతర
పలు కాలనీలు జలమయం
మత్తడికి షట్టర్ల నిర్మాణంలో నిర్లక్ష్యం..
నీటిపారుదల శాఖాధికారుల ప్రతిపాదనలు బేఖాతర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరానికి తాగునీటినందించే కాకతీయులు నిర్మించిన భద్రకాళి చెరువుకు గండి పడింది. స్మార్ట్ సిటి పథకం కింద హంటర్‌రోడ్డువైపున భద్రకాళి చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఫోర్‌షోర్ బండ్‌ను నిర్మించారు. ఎఫ్‌టిఎల్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని చెప్పే మున్సిపల్, 'కుడా' అధికారులే దీనికి భిన్నంగా నిర్మాణాలు చేపట్టారు. దీంతో చెరువు కట్టపై ఒత్తిడి పెరిగి శనివారం ఉదయం పోతన నగర్ వద్ద గండి పడింది. దీంతో పక్కనున్న పోతననగర్, సరస్వతి నగర్‌లలోని ఇండ్లలోకి వరదచేరి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోతననగర్ వద్ద రామన్నపేట నుండి వచ్చే 12మోరీల నాలా, పైనుండి వచ్చే బొందివాగు నాలాలు కలిసే చోట భద్రకాళి చెరువు కట్టను కలిపే చోట ఎలా నిర్మాణ పనులు చేపట్టాలో తెలియని పరిస్థితిలో అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ ఉపద్రవం సంభవించిందని నిపుణులు చెబుతున్నారు. భద్రకాళి చెరవు, బొందివాగుకు ఎగువనున్న 47చెరువుల నుండి వరద ఇక్కడికి చేరుతుంది. సుమారు 18-20 వేల క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లోగా వస్తుంది. చెరువుకు రెండు మత్తడ్లు వున్నా వాటికి క్లోసడ్ గేట్లను నిర్మించలేదు. 2020లో భారీ వర్షాలకు వరంగల్ నగరం జలదిగ్భంధంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. భద్రకాళి చెరువుల ఖాళీగా వుందనే కారణంతో బొందివాగు నీటిని షట్టర్లు ఎత్తి వరదను చెరువులోకి పంపారు. ఈ వరద తాకిడి కట్టపై ఎలాంటి ఒత్తిడి తెస్తుందనేది అధికారులు పరిశీలించకపోవడం గమనార్హం. గతంలో చెరువు 650ఎకరాలుండగా, నేడు ఫోర్‌షోర్ బండ్, బ్యూటిఫికేషన్ పేరిట నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలతో 450 ఎకరాలకు కుదించుకుపోయింది. 200 ఎకరాల చెరువు మాయమైంది. నీటిపారుదల శాఖాధికారులు 2020లో మత్తడికి షట్టర్లు (క్లోజ్డ్ షట్టర్స్) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందుకు రూ.158 కోట్లు అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. దీంతో కట్టపై ఒత్తిడి పెరిగి గండిపడింది.

వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువుకు గండిపడడంతో నగరవాసులు తీవ్రఆందోళనకు గురయ్యారు. గురు,శుక్రవారాలు భద్రకాళి చెరువుకు వరద పోటెత్తింది. అధికారులు చెరువులోకి చేరే వరదకనుగుణంగా దిగువకు వరద నీటిని వదిలే అవకాశం లేదు. భద్రకాళి చెరువుకు రోజుకు 18వేల నుండి 20వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లోవుంది. ఇంత భారీవరద చేరితే చెరువుకట్ట పరిస్థితి ఏమిటనే విషయాన్ని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడం, నిఘా విధించకపోవడం లోపభూయిష్టంగా కనిపిస్తుంది. వరదలు వచ్చినప్పుడు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు విధిగా తమ పరిధిలోని రిజర్వాయర్‌ల స్థితిగతులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుండి పరిశీలించాల్సివుండగా, ఇందుకు భిన్నంగా నిర్లక్ష్యం చేయడంతో కట్టకు గండి పడే పరిస్థితి దాపురించింది.



నిలువెత్తు నిర్లక్ష్యం..

భద్రకాళి చెరువుకు గండి పడడం వెనుక మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం కనిపిస్తుంది. భద్రకాళి చెరువు ఖాళీగా వుందనే నెపంతో చెరువుకు ఎగువన వున్న బొందివాగు వరదను షట్టర్లు ఎత్తి మున్సిపల్ అధికారులు చెరువులోకి వదిలారు. దీంతో చెరువులో వరద ఉధృతి పెరిగింది. పెరిగిన ఉధృతిని చెరువు కట్ట తట్టుకుంటుందా ? లేదా ? అని కూడా అధికారులు పరిశీలించలేదు. తాగునీటికి చెరువును వినియోగిస్తుండడంతో ఇక్కడ తూములను ఎత్తే అవకాశముండదు. భద్రకాళి చెరువుకు ఇరువైపులా వున్న మత్తడ్లకు షట్టర్లను నిర్మిస్తే, వరద ఉధృతినిబట్టి వాటిని ఎత్తితే వరద దిగువకు వెళ్లిపోయే అవకాశముండేది. కాని మున్సిపల్ అధికారులు ఈ విషయంపై కేంద్రీకరించలేదు. ఫలితంగా చెరువుకు గండి పడింది.

ఎఫ్‌టిఎల్‌లోనే ఫోర్‌షోర్ బండ్ నిర్మాణం

చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దన్న ఉత్తర్వులున్నాయని అనుమతులు ఇవ్వని మున్సిపాల్టీ, 'కుడా' అధికారులు భద్రకాళి చెరువులోఎఫ్‌టిఎల్ పరిధిలోనే ఫోర్‌షోర్ బండ్‌ను నిర్మించారు. దీనికి నీటిపారుదల శాఖ 'నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్' (ఎన్‌ఓసి) వుందా ? లేదా ? అధికారులు బహిర్గతం చేయాలి. సామాన్యులను ఎన్‌ఓసి తీసుకురావాలని చెప్పే అధికారులే తమవరకూ వస్తే ఎలా నిబంధనలకు పాతరేశారో ఈ ఉదంతమే నిలువెత్తు నిదర్శనం.



అక్రమ నాలాల తొలగింపులో ప్రతిష్టంభన

వరంగల్ నగరం 2020 భారీవర్షాల్లో జల దిగ్బంధంలో చిక్కు కున్న సందర్భంలో నాడు మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ నగరాన్ని సందర్శించారు. పలు ప్రాంతాల్లో నగరంలోని నాలాలను ఆయన స్వయంగా పరిశీలించి భారీ వరద ముంపుకు గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌ను నియమించారు. నెల రోజుల్లో ఈ టాస్క్‌ఫోర్స్ నాలాల్లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగించాలని ఆదేశించారు. నాడు అక్రమ నిర్మాణాలను తొలగించడం ప్రారంభించినా, నేటికీ ఆ ప్రక్రియ పూర్తి కాకపోవడం గమనార్హం. అధికార బీఆర్ఎస్ పార్టీ, ప్రజాప్రతినిధుల అండదండలతోనే నాలాల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయని నగర వాసులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

అందుకే మంత్రి కేటీఆర్ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించడం గమనార్హం.

గండి పూడ్చివేతకు చర్యలు

గండి పడ్డ ప్రాంతాన్ని మంత్రి దయాకర్‌రావు, ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, హ న్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా, మున్సిపల్, ఐబి అధికారులు సందర్శించారు. ఎలాంటి భయానికి గురికావొద్దని గండి పూడ్చివేతకు అన్ని పనులు జరుగుతున్నాయని ప్రజలకు భరోసా కల్పించారు.



వరద నష్టంపై ఎర్రబెల్లి సమీక్ష

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం పైన వరంగల్, హనుమకొండ జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లతో, వివిధ శాఖలకు చెందిన అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో చీఫ్ విప్, ఎమ్మెల్యేలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాణాలని సైతం లెక్క చేయకుండా వరద బాధితులను కాపాడిన డిఆర్ ఎఫ్ టీం వారిని ప్రశాంస పత్రం, షీల్డ్ తో మంత్రి, ఎంపీ, మేయర్, సీపీ, చీఫ్‌విప్, ఎమ్మెల్యేలు అందచేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ నీట మునిగిన కాలనీల ప్రజలను కాపాడటంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, డిఆర్‌ఎఫ్, ఫైర్, పోలీస్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా చాలా కష్ట పడ్డారు. వారందరికి అభినందనలు తెలిపారు. వరద నష్టం పై హన్మకొండ కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అప్రమత్తత వలనే అధిక నష్టాన్ని నివారించగలిగాము. ముందస్తు చర్యల్లో ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణుల కృషి అభినందనీయం అని అన్నారు.గత వరదల సమయంలో సమ్మయ్య నగర్, నయీమ్ నగర్ నాలా, టీవీ టవర్ కాలనీల్లో వరద నివారణ చర్యలు చేపట్టిన కారణంగా నేడు అధిక నష్టం సంభవించలేదన్నారు. భద్రకాళి చెరువు కట్ట తెగలేదని కేవలం భద్రకాళి చెరువు తూము వద్ద ఉన్న పురాతన మట్టికట్ట వరద వద్ది వరద ఉధతికి కొద్దిగా కొట్టుకుపోయిందన్నారు.లోతట్టు ప్రాంతాలయినా రాజాజీ నగర్, రాంనగర్, పోతన నగర్, రామాయంపేట, మరికొన్ని ప్రాంతాలు నీట మునగడంతో చాలామంది ఇళ్లలోని నిత్యవసర వస్తువులు, విలువైన సామాగ్రిని నష్టపోయారు అని అన్నారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా ప్రజాప్రతినిధులు అధికారులు అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డ్రోన్ కెమెరాలతో మృతదేహాల సెర్చ్..

తాడిచెర్ల నుండి వల్లెంకుంట వరకు తిరుగుతున్న డ్రోన్
మృతదేహాలను వెలికితీతకు పోలీసుల ముమ్మర గాలింపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. మోరంచలో గల్లంతైన వారికోసం కొయ్యూరు పోలీసులు, టెక్నీషియన్స్ కలిసి డ్రోన్ కెమెరాలతో మనేరుపై సెర్చ్ చేస్తున్నారు. శనివారం తాడిచెర్లలో జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం సిఐ రంజిత్ రావు , కొయ్యూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో మానేరు పరివాహక ప్రాంతాలను జల్లెడపట్టారు. తాడిచెర్ల నుండి మల్లారం, పీ.వీ నగర్, వల్లెంకుంట వరకు మానేరు పై మతదేహాలను గుర్తించేందుకు డ్రోన్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్సై నరేష్ గారు మాట్లాడుతూ.. మోరంచవాగులో గల్లంతైన వారిని గుర్తించడం కోసం డ్రోన్ కెమెరాల సాయంతో మానేరు పరిసరాలను సెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు. మానేరు శివారు ప్రాంతాల్లో గుర్తుతెలియని మతదేహాలను ఎవరైనా చూస్తే వెంటనే కొయ్యూరు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.



భారీ వర్షాల నేపథ్యంలో

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలి
ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు
రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ-ములుగు

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టాన్ని అంచనావిస్తూ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. గోదావరి మూడవ హెచ్చరికల నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగాఉండాలని ఆదేశించారు. మహబూబా బాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో ములుగు జిల్లాలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నుండి మంత్రి శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో తిరిగి పరిస్థితులు మామూలు స్థితికి చేరుకునే వరకు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, శానిటైజేషన్ చేయాలని తెలిపారు. వరదబాధితులు నిత్యవసరాలు అందించాలని వారికి అండగా ఉండాలని తెలిపారు. వరద ప్రవాహానికి దెబ్బతిన్న నీటి పైప్‌లైన్లు, విద్యుత్ సౌకర్యాలు పునరుద్ధరించాలని ఆదేశించారు.పునరావాస కేంద్రాలపై ప్రత్యేక దష్టి సారించాలని, ఆహారం, మంచినీరు, మెడికల్ క్యాంప్‌ల ద్వారా మందులు అందించాలని, అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయాలని అధికారులకు మంత్రి సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గినప్పటికి పైప్రాంతాలలో భారీవర్షాలు కురుస్తున్నాయని వాటి కారణంగా వరద వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు అవసరమైన నీరు, మెడిసిన్, ఆహారం, అందుబాటులో ఉంచాలని ఫీవర్ ఫీవర్‌సర్వేలు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైతే విద్యుత్ సరఫరా అంతరాయం సమస్యలు వచ్చయో వెంటనే పునరుద్ధరణ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలను అధికారులు మంత్రి వివరించారు.

మంత్రి సత్యవతి రాథోడ్ క్షేత్రస్థాయి పరిశీలన



వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మహిళా గిరిజనసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్అన్నారు. శనివారం గోవిందరావుపేట, ఏటూరునాగారం మండలంలో పర్యటించి, గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీవర్షాల వల్లజిల్లాలో అత్యధిక వర్షాపాతం నమోదు అయిందని తెలిపారు.గుండ్ల వాగు ప్రాజెక్ట్, దయ్యాలవాగు జంపన్న వాగు, ప్రవాహం వలన కొండాయి గ్రామం పూర్తిగా దెబ్బతిందని, 8 మంది చనిపోయారని, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు 55 మందిని రక్షించాయని, ఆస్తి నష్టం, పంట నష్టాలను అంచనా వేసి తక్షణమే ప్రభుత్వ సహాయం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా గోదావరి నదిలో 14లక్షల 80 వేల క్యూసెక్కుల నీరు ప్రవ హిస్తుందని, 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలియజేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా హెలికాప్టఆర్ ద్వారా ఆహారం, మంచినీరు, మందులు,ఇతరత్రా వస్తువులను అందించామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వరదలలో 12మంది చనిపో యారని ఇది అత్యంత బాధాకర విషయం అని, ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. వరద ముప్పుకు గురైన అన్ని గ్రామాలలో కరెంటు, మంచి నీటి సౌకర్యం, శానిటేషన్, హెల్త్ కాంప్లెను ఏర్పాటు చేశామని తెలియజేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అందరు కూడా వీలైనంతవరకు వరద ముంపు బాధితులకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి, జిల్లా ఇంచార్జి ప్రత్యేక అధికారి యస్.క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ గౌస్‌ఆలామ్, ఐటిడిఏ పిఓ అంకిత్, గ్రంథాలయ చైర్మన్ గోవింద్‌నాయక్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

వరంగల్ ప్రజలు ఆందోళన వద్దు

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ నగర ప్రజలు ఆందోళన పడద్దని భద్రకాళి చెరువు కట్ట మరమ్మతు పనులు యుద్ధ ప్రతిపాదికన జరుగుతున్నాయని తొందరలోనే చెరువు కట్టను మరమ్మతు చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ భరోసా ఇచ్చారు. శనివారం ఆయన మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, సి పి రంగనాథ్, మున్సిపల్ కమిషనర్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంత ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని భద్రకాళి బండ్ చుట్టూ ప్రొటెక్షన్స్ వాల్స్ కూడ నిర్మించామని అన్నారు. రికార్డు స్థాయిలో అత్యధిక వర్షాల కారణంగానే చెరువు కట్టకు గండి పడిందని వానలను, వరదలను కూడా విపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆపత్కాలంలో ప్రజలకు అండగా ఉండాలి తప్ప స్వార్ధ రాజకీయాలు మానుకోవాలని ప్రతిపక్షాలకు హితువు పలికారు. గత మూడు రోజులుగా నగరంలో జలమయమైన కాలనీలో పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నామని రాత్రనకా పగలనకా జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తూ క్షేతస్థాయిలో పర్యటిస్తూ నష్ట నివారణ చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని నాయింనగర్ నాలా, సమ్మయ్య నగర్, ఎన్జీవోస్ కాలనీ వద్ద నాలా విస్తరణ, ప్రొటెక్షన్ వాల్స్ ను సైతం నిర్మించడం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ఫైర్, ఎన్డీఆర్ఎఫ్,



డీఆర్ఎఫ్ టీంలతో నగరంలో మూడు రోజులుగా లోతట్టు ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు చేపడుతున్నామని ప్రకతి విపత్తు, అకాల వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న నగర ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అకాల వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న నగర ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడం మాని రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు ఆరాటపడటం సిగ్గు చేటని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్న చోట వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలుచోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు బాధితులను అక్కడికి తరలించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్సీ బండా ప్రకాష్, వరంగల్ ఎసిపి బోనాల కిషన్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

తీరని నష్టం.. వరద మిగిల్చిన కష్టం

మోరంచపల్లి వాసుల కన్నీటి వ్యథ
నిండా ముంచిన వరద
రూ.కోట్లలో ఆస్తి నష్టం ఇంకా లభించని ఇద్దరి ఆచూకీ..
950 ఎకరాలలో నష్టం అంచనా
గ్రామంలో సహాయక చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం

నవతెలంగాణ-భూపాలపల్లి

మొరంచ పల్లి గ్రామాన్ని వరద కష్టాలు వెంటాడుతున్నాయి. వరద ప్రవాహం కాస్త తగ్గినా.. అవి సష్టించిన విలయం తాలుకూ జాడలు మాత్రం మిగిలే ఉన్నాయి. రాత్రి వేళలో వర్షం కురుస్తుండటంతో ఇంకా, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరద తాకిడి తట్టుకోలేక అనేక చోట్ల రహదారులు కోతకు గురికాగా.. వంతెనలు కొట్టుకుపోయాయి. ఫలితంగా పదుల సంఖ్యలో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా భూపాలపల్లి మండలం మోరంచపల్లిలో కొన్ని ఇండ్లు కూలిపోవడంతో నిరుపేదలు నిర్వాసితులయ్యారు. ఇండ్లలోకి వరద నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాలను వరద ముంచెత్తడంతో పంట పొలాలు ఇప్పటికీ నీటిలోనే మగ్గిపోతున్నాయి. వరద వెళ్లిన ఈ ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి.

నిండా ముంచిన వరద..

ఇంట్లోని వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి. బియ్యం బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు వరదల్లో కొట్టుకుపోయాయి. మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కట్టు కుట్టలు.. మొండిగోడలు తప్పా వారికి మరేం మిగలలేదు. ఇదీ భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామ వరద బాధితుల పరిస్థితి. వారిని కదిలిస్తే కన్నీరు ఆగడం లేదు.

మోరంచపల్లిలో రూ.కోట్లలో ఆస్తినష్టం జరిగింది.

మొరంచపల్లి గ్రామంలో 285 నివాస గహాలు ఉన్నాయి. 320 కుటుంబాల్లో 1,291 మంది నివసిస్తున్నారు. గ్రామంలో ఏ ఇల్లు చూసినా మూడు నాలుగు మీటర్ల ఎత్తు వరకు నీరు చేరుకొని ఇంట్లో ఉన్నటువంటి వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి. గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇళ్ల వ్యవసాయ ఆధారిత కుటుంబమే. ప్రతీ ఇంట్లో 5 నుంచి 20 వరకు బియ్యం, వడ్ల బస్తాలు నిల్వ ఉన్నాయి. విలువైన టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, సెల్ ఫోన్లు, కూలర్లతో పాటు బట్టలు, నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండర్, స్టాన్లు తడిశాయి,



పడుకునే మంచాలు, పరుపులు, సోఫాసెట్లు పనికి రాకుండా పోయాయి. మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి, కొంతమంది వస్తువులన్నీ వరదలో కొట్టుకుపోయాయి. వండుకోవడానికి గిన్నెలు, తినడానికి ప్లేట్లు కూడా లేవు,

రూ.లక్షల విలువ చేసే పాడి గేదెలు మృతి

గ్రామానికి చెందిన వారిలో 50 శాతం మంది పాడి గేదెలను పెంచుకుంటూ పాడి సంపదను చేసుకుంటున్నారు. ఒక్కో గేదెకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ధర ఉంటుంది. గ్రామంలో 159 గేదెలు చనిపోయాయి. వీటి విలువ సుమారు రూ.కోటిపైగా ఉంటుందని బాధితులు తెలిపారు. ఒక్కో ఇంటికి 5 నుంచి 20 గేదెలను పెంచుకుంటున్నారు. ఒక్కో గేదే ద్వారా నెలకు రూ.5 రూ.10వేల వరకు ఆదాయం వస్తుంది. గేదెలను కోల్పోవడం వలన తమకు ప్రతీ నెలా వచ్చే ఆదాయం కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మరికొంత మంది రైతుల గేదేలు ఉన్నప్పటికీ వాటికి కావాల్సిన గడ్డి పూర్తిగా తడిసిపోయింది. కొంత మేరకు గడ్డివాములు వరదలో కొట్టుకు పోయాయి.

సహాయక చర్యలు చేపట్టిన అధికార యంత్రం

మొరంచపల్లి వరద బాధితుల నిమిత్తం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. గ్రామంలో 8 వార్డులకు ఒక్క ఎంపీఓ, ముగ్గురు కార్యదర్శులు,10 మంది కార్మికుల టీంతో మొత్తం 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. 70 బస్తాల బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేస్తున్నారు. అలాగే ఇండ్లలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వాడుతూ వాటర్ స్ప్రే నిర్వహిస్తున్నారు. 14 ట్రాలీలను ఏర్పాటు చేసి దుర్గంధాలను దూర ప్రాంతాలకు



తరలిస్తున్నారు. 9 వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేపట్టారు.

950 ఎకరాలలో ఇసుక మేటలు

మోరంచ పరివాహక ప్రాంతంలో సుమారు 950 ఎకరాలలో ఇసుక మేటలు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు కేవలం మొరంచపల్లి గ్రామంలో మాత్రం 250 ఎకరాలు ఇసుక మేటలు గుర్తించారు. ఇందులో సుమారు 200 ఎకరాలకు సరిపడా నారుమడులు పూర్తిగా పనికిరాకుండా పోయాయి. సుమారు పది ఎకరాల పొలం వరదలకు కొట్టుకు పోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

గల్లంతైన వారిలో ఇద్దరి ఆచూకీ లభ్యం

గత బుధవారం వరదలకు నలుగురు గల్లంతైన వారిలో పోలీసులు డ్రోన్ కెమెరాల ద్వారా వెతకడంతో శనివారం గొర్రె ఒదిరెడ్డి, గొర్రె వజ్రమ్మ, మతదేహాలు లభ్యమయ్యాయి ఇంకా గడ్డం మహాలక్ష్మీ, గంగిడి సరోజనల మతదేహాల కోసం జిల్లా పోలీసులు ఎన్‌డీ ఆర్ఎఫ్ బందాలు చర్యలు చేపడుతున్నాయి.

కొనసాగుతున్న రాకపోకలు...

మోరంచవాగు సమీపంలో కుందయ్యపల్లి నుంచి మోరంచపల్లి గ్రామం వరకు ఎనిమిది చోట్ల రోడ్డు తెగిపోయింది. వరద తాకిడికి మోరంచవాగుపై పాత బ్రిడ్జి కూలిపోయింది. అర కిలోమీటర్ మేరకు పంపుతున్నారు. నాలుగు మీటర్ల ఎత్తు, వెడల్పుతో జాతీయ రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. తెగిపోయిన రోడ్డును పున రుద్ధరించాలని కలెక్టర్ ఆదేశించడం తో ఆర్ అండ్ బీ, , పోలీస్ అధికారులు రోడ్డు పనులు చేపట్టారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి లారీల ద్వారా మట్టిని తీసుకువచ్చి నింపి జాతీయ రహదారిపై భారీ వాహనాలు మినహా కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్లకు అనుమతించారు.

వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధిక వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని భారత ఐక్య యువజన సమాఖ్య (యూవైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల వల్ల ఇండ్లు, పంట పొలాలు చాలా దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అన్నివిధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని, కొన్ని చోట్ల రోడ్లు, వంతెనలు తెగిపోయినాయన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి, మల్హర్ మండలంలోని వళ్లెంకుంట, మల్లారం,చిన్నతూండ్ల గ్రామాల రైతులు, ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. వరదల నుండి అందరిని కాపాడి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

మేడారం బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారం జంపన్న వాగు ఉధృతికి మేడారం చిరు వ్యాపారులు పూర్తిగా నిస్సాహాయులుగా మారడంతో ఐటీడీఏ పీవో అంకిత్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు చేతుల మీదుగా బియ్యం, పప్పు ఉప్పు, కారం, మంచి నూనె, 14 రకాల నిత్యవసర సరుకులు గల కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రళయం గతంలో ఎన్నడూ జరగలేదని ఆవేదన చెందారు. ఇంతటితో తగ్గిపోయినందుకు మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల వల్లనే తగ్గిపోయిందన్నారు. మళ్లీ ఇలాంటి ప్రళయాలు రాకూడదని వనదేవతలను ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ సిద్ధబోయిన రాంబాబు, గ్రామస్తులు, యూత్ నాయకులు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు దక్కించుకున్నాం

రాగిడి భాగ్యలక్ష్మి, మోరంచపల్లి

నవతెలంగాణ-భూపాలపల్లి

సుమారు 4 గంటల సమయంలో తీవ్రమైన వరద ఉధృతి సుమారు 14 ఫీట్ల ఎత్తులో వాగు రావడం జరిగింది. మేలుకొని లోపు వరద ఉధృతి ఎక్కువై ఇంట్లో ఉన్నటువంటి దండం సహాయంతో స్లాబ్ పైకి వెళ్లడం జరిగింది. ఇంట్లో ఐదుగురం ఉన్నాం. హఠాత్తుగా తెల్లవారుజామున ఇంట్లోకి నీరు రావడం గమనించాం. తేరుకునే లోపే క్షణాల్లో వరద ఉధృతి పెరిగింది. అందరం వరదలోనే పక్కింటి వారి స్లాబ్ ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నాం. ఇంట్లోని గృహోపకరణాలు అన్ని వరద తాకిడికి గురయ్యాయి. తిండిగింజలు లేని పరిస్థితి ఏర్పడింది.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధిక వర్షాలు, వరద వల్ల ఏర్పడ్డ గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు కొమురయ్యను మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానికుల పూర్తి వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం సమయంలో ఎమ్మెల్యే వరద వలన నీట మునిగిన పొలాల సందర్శనలో భాగంగా ఒడేడుకు వెళుతున్న క్రమంలో ఇందరాపు కొమురయ్య యువకుడు బైక్ మీద అడవీ శ్రీరాంపూర్ నుండి తాడిచెర్ల వెళ్తుండగా మార్గ మధ్యలో వరదతో ఏర్పడ్డ గుంతలో పడి తీవ్రంగా గాయపడి ఉన్న యువకుడిని చూసి ఎమ్మెల్యే వెంటనే తన వాహనాన్ని ఆపి గాయాలతో ఉన్న అతన్ని తన వాహనంలో హాస్పిటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్నట్లుగా స్థానికులు చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యేకు కొమురయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముత్తారం ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

రైతులు అధైర్య పడొద్దు అండగా ఉంటాం

ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్ జ్యోతి

నవతెలంగాణ-గణపురం


రైతులు అధైర్యపడొద్దని అండగా ఉంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రైతులకు భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలు కూలిన ఇండ్లు, తెగిన ఊరు చెరువును పరిశీలించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమన్నారు గ్రామ ప్రజలు అధ్యైర్యపడొద్దు తక్షణమే చెరువు మరమత్తు పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సికాలనీ వరద నీటి ప్రాంతాలను పరుశీలించారు. గ్రామానికి వచ్చే రోడ్డు తెగిపోవడంతో తక్షణమే మరమత్తు పనులు చేపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తగ్గుముఖం పడుతున్న వరద ప్రవాహం

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరిగి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు రెండు రోజుల నుండి వర్షాలు కాస్త తగ్గి శనివారం గోదావరి ప్రభావం తగ్గుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో కాస్త వరద ప్రభావం తగ్గినా ఇంజినీరింగ్ అధికారులు ఆయా బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహానికి మేడిగడ్డ బ్యారేజీకి 1156785 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధి కారులు పూర్తిగా 85 గేట్లు తెరిచి అదే స్థాయిలో 1156785 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మేడిగడ్డలో 98.20 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. తెలంగాణ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ప్రాణహిత నదులకు వచ్చే వరద ప్రవాహంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి 12.200 మీటర్ల లెవల్‌తో ప్రవహిస్తోంది. దీంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. అన్నారం బ్యారేజీకి ఎగువ నుండి 156217 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. బ్యారేజి మొత్తం 66 గేట్లకు గాను 66గేట్లు ఎత్తి 198550 క్యూసెక్కుల నీటిని గోదా వరిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు నిండు కుండను తలపిస్తున్నాయి.

నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

కలెక్టర్‌ను కోరిన జడ్పీటీసీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధిత రైతులను, కుటుంబాలను ఆదుకోవాలని జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ శనివారం జిల్లా కలెక్టర్‌ను కోరారు. మండలంలోని కొన్ని ఇండ్లు కూలి పోవడం జరిగిందని, అదేవిధంగా రోడ్లు పంట పొలాలు, గోదావరి బ్యాక్ వాటర్ వలన నష్టపోయారని, గత మూడు సంవత్సరాలుగా పంట నష్టం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాలలో పత్తినష్టం జరిగిందని అధికారులను పంపించి సర్వే చేసిరైతులను, బాధితులను ఆదుకోవాలని, కలెక్టంను కోరారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-గణపురం

రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డే పల్లి సారంగపాణి అన్నారు. శని వారం మండల కేంద్రంలో రజక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సారంగపాణి మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన మంత్రివర్గ సమావేశ భేటీలో చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశం పరిశీలించాలని కోరారు. ఆగస్టు 3వ తేదీ నుంచి జరిగే ఉభయ సభల సమావేశాలలో ప్రధానంగా చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఒక తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని. రజక బంధు ప్రక టించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ఉచిత విద్యుత్ వెంటనే బాకాయిలను చెల్లిం చాలని, ప్రభుత్వం కుల వృత్తులకు ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయం రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా అందించాలని కోరారు. హైదరాబాద్ ట్యాంక్ ట్యాంక్ బండ్ మీద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పెట్టాలని జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు .రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదురుపాక పోశం. రాష్ట్ర యూత్ అధ్యక్షులు బిక్షపతి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు పసునూటి శంకర్. వెంకన్న. మధు. రాజు. ఎన్నీళ్ల సమ్మయ్య. శంకర్. వైనాల భాస్కర్. తిరుపతి. నేరళ్ల శంకర్ .అశోక్ . తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి కూలిపోవడం దురదృష్టకరం

ప్రభుత్వపరంగా అందరిని ఆదుకుంటాం: ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్

నవతెలంగాణ-టేకుమట్ల

గత వారం రోజులుగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాలకు టేకుమట్ల, రాఘవరెడ్డిపేట గ్రామాల వాగుపై నిర్మించిన బ్రిడ్జి కూలిపోవడం బాధా కరమని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు . శనివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు కూలిపోయిన బ్రిడ్జిని, దెబ్బతిన్న పంటలను పరిశీ లించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ బ్రిడ్జి కూలి పోవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నో పోరాటాల ఫలితాలతో బ్రిడ్జి నిర్మిం చుకోవడం జరిగిందన్నారు. టేకుమట్ల, మొగుళ్ళపల్లి, జమ్మికుంట మండలాలకు బ్రిడ్జి రింగురోడ్డుగా ఉండేదని సుమారుగా 30 గ్రామాలకు రాకపోకలు బంద్ కావడం జరిగిందన్నారు. మండల ప్రజలు, వ్యాపారస్తులు అందరూ జమ్మికుంట మార్కెట్‌పై ఆధారపడేవారని, వ్యాపారరంగానికి నష్టం జరిగిందన్నారు. అతి భారీ వర్షాలతో, చెరువులు కుంటలు తెగి రైతులు వేసుకున్న పంట పొలాలు దెబ్బతిని పోవడం బాధాకరమన్నారు. బ్రిడ్జిలు, రోడ్లు, చెరువులు, కుంటలు తెగి పోయే వర్షాలు పడతాయని ఎవరూ ఊహించలేదన్నారు. జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి వీలైనంత తొందరగా బ్రిడ్జి పనులను చేపడు తామన్నారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను, ఆర్థికంగా నష్టపోయిన బాధితులను ప్రభుత్వపరంగా నెలరోజుల నిత్యవసర సరుకులు, పంపిణీ చేసి



ఆర్థికంగా ఆదుకుంటామని ఎవరు అధైర్యపడవద్దని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచ్‌లు పొలాల సరోత్తం రెడ్డి, పండుగ శ్రీనివాస్, మహేష్, గునిగంటి మహేందర్, ఉపేందర్‌రావు, విజయ, స్వామిరావు, శోభారాణి, మహిపాల్‌రెడ్డి, పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, సంగి రవి, పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, కోఆప్షన్ సభ్యుడు అఫ్జల్, బీఆర్ఎస్ మండల నాయకులు, యువజన నాయకులు అక్రమ్, కుమార్ రాజు. తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

వరదల కారణంగా మోరంచపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం మొరంచపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పర్యటించి గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య చర్యలను, మౌలిక వసతుల సదుపాయాలను పరిశీలించారు. గ్రామస్తులకు అవసరమయ్యే నిత్యవసర సరుకులు, వస్తువులు , వస్త్రాలు వెంటనే తెప్పించి సాయంత్రంలోగా అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల ఆధార్‌కార్డులు, ఓటర్‌ఐడీ, తదితర పత్రాలు వరదల్లో కొట్టుకుపోవడం వలన వాటిని నూతనంగా పొందుటకు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మోరంచపల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, గ్రామంలో పలుమార్లు ఫాగింగ్ చేయాలని, వరద దుర్వాసన తొలగించేందుకు అవసరమైన రసాయనాలను తెప్పించి పకడ్బందీగా పారిశుధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు భూపాలపల్లి జిల్లా చిట్యాల, రేగొండ, ఘనపూర్ మండలాల్లో కురవడం వల్ల మోరంచపల్లివాగు పొంగి గ్రామం మునిగిపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఎన్‌డీఆర్ఆఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టి 600 మందికిపైగా గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, భారీ వరదల వల్ల మొరంచపల్లి గ్రామంలో ఇద్దరు మరణించారని, ఇద్దరు గల్లంతయ్యారని వారి కోసం ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వరదల వల్ల గ్రామంలో మరణించిన పశువులు, కలిగిన ఇతర నష్ట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, ప్రభుత్వం తరపు నుంచి వీలైనంతవరకు గ్రామస్తులకు నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గ్రామస్తులను ఓదార్చారు. ప్రభుత్వం తరపు నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా మొరంచ పల్లి గ్రామంలో వరదనీటి ప్రవాహానికి తెగిపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన రోడ్డు తాత్కాలిక మరమ్మత్తులు పూర్తిచేసి రాకపోకులకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈపర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డిఓ పురుషోత్తం, జెడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ. ఆశాలత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులందరిని ఆదుకుంటాం

మేడారం ముంపు ప్రాంత బాధితులను పరామర్శించిన మంత్రి సత్యవతిరాథోడ్

నవతెలంగాణ-తాడ్వాయి

విస్తారంగా కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, ఏటూర్‌నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మేడారం ముంపు ప్రాంత బాధితులను కలిసి సందర్శించి పరిశీలించారు. వారి యొక్క బాధలను అడిగి తెలుసుకున్నారు. మేడారం ప్రాంతవాసులు చిరువ్యాపారులు సర్వం కోల్పోయామని వారి గోడును మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఇలాంటి వరదలు చాలాసార్లు వచ్చాయి కాని ఇంతవరకు ఇంత భయంకరమైన ముంపు వాటిల్ల లేదనన్నారు. 70 సెంటీమీటర్ల వర్షపాతం కురిసిందని, వాగులు, వరదలు పొంగిపోయాన్నారు. జంపన్న వాగు ఉధృతంగా ప్రవహించి ఉగ్రరూపం దాల్చి చాలా నష్టాన్ని చేకూర్చిందన్నారు. కొండాయి గ్రామంలో ఎనిమిది మంది చనిపోవడం, మేడారంలో గద్దెల వరకు మొదటిసారి నీరు రావడం దురదృష్టకరమన్నారు. వనదేవతల దయతోనే ఎలా ంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. కలెక్టర్, ఎస్పిలు వారి ప్రత్యేక ప్రణాళికతో జిల్లాలో ఏఒక్కరికి ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకున్నారని వారిని కొనియాడారు. ముఖ్యమంత్రి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని చెప్పారని తెలిపారు. జిల్లాలో ఉన్న అధికారులు సరైన రీతిలో కృషి చేశారని తెలిపారు. ఇండ్లలో ఉన్న వస్తువులు, ఆస్తి నష్టం జరగడం దురదృష్టకరమన్నారు. కలెక్టర్ ప్రత్యేక అధికారి



మాజీ కలెక్టర్ కృష్ణా ఆదిత్య అందరం మిగతా ఉన్నతాధికారులతో కలిసి కూర్చోని రోడ్లు, పొలాలు, బ్రిడ్జి లు, చెరువులు కుంటలు, విద్యుత్ స్తంభాలు, ఇండ్లు తదితర పూర్తిగా నష్టపోయాయని, వాటిని సమగ్రంగా అంచనా వేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తా మన్నారు. మేడారంలో శానిటేషన్ పనులతో పాటు విద్యుత్ పునరుద్ధరణ పనులు కూడా వెంటనే చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ము లుగు శాసనసభ్యులు దనసరి అనసూయ సీతక్క, జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, పిఓ అంకిత్, చైర్మన్ గోవింద నాయక్, స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఎండోమెంట్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండావుల మల్లయ్య, స్థానిక తహసీల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చల్ల రజనీకాంత్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

మేడారం, ఊరట్టం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

తాడ్వాయి మండలం లోని మేడారం, ఊరట్టం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క పర్యటించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ములుగు నియోజక వర్గంలో ప్రాణ నష్టంతో పాటు అస్తి నష్టం వాటిల్లింది. అనేక గ్రామాలు వరుదల్లో చిక్కుకొని తినడానికి తిండి లేక తాగడానికి మంచినీళ్ళు లేక అలమటిస్తున్న పరిస్థితి ఉందని వరుదల ఉధృతి వలన ఇంట్లో ఉన్న వస్తువులు, కార్లు, ట్రాక్టర్లు వంట సామాగ్రి, వ్యాపారస్తుల దుకాణాలు వరదల్లో కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయారు. కొండాయి, బురగుపేట లాంటి గ్రామాల్లో ప్రాణనష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం ముంపుకు గురైన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారికి నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వరదల్లో కొట్టుకుపోయి మరణించిన కుటుంబాలకు ఒక్కొరికీ రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారంతో పాటు వారికి డబుల్‌బెడ్ రూం మంజూరు చేయాలని సీతక్క అన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠికి ఫోన్ చేసి ముంపుకు గురైన గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి బాధిత కుటుంబాలకు భోజన సౌకర్యం కల్పించాలని, పునరావాస కేంద్రాలకు తరలించి అధికారులను అప్రమత్తం చేయాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని, గ్రామాల్లో అధికారులు పర్యటించి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల ఇన్ ఛార్జ్ జాలపు అనంతరెడ్డి, మండల అధ్యక్షులు బోళ్ల దేవేందర్, పిరిల వెం కన్న, సర్పంచ్ ఇర్ప సునీల్, జిల్లా నాయకులు అగ్రెమ్ లచ్చు పటేల్, మహిళా కాం గ్రెస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు పొలబోయిన సృజన, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

మానేరు పరివాహక ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్ రావు

వరదలతో నష్టపోయిన బాధిత కుటుంబాలందరిని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిన్నతూండ్ల, మల్లారం, దుబ్బపేట, పీవీనగర్, వళ్లెంకుంట, కుంభంపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో పంటలు దెబ్బతిని పొలాల్లో ఇసుక మేటలను, నీట మునిగిన ఇండ్లను ఇంటింటా తిరిగి, రోడ్లను, కల్వర్టులను, విరిగిన పోల్లు, కొట్టుకపొయ్యిన ట్రాన్స్ ఫార్మర్లను మండల ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మానేరు, వాగులు, చెక్ డ్యామ్ నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో ఏటా పొలాలు నీట మునగడం పరిపాటిగా మారిందని, దీనికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కోసం కరకట్టలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, సంబంధించిన అధికార యంత్రాగం ముందుచూపు ఆలోచన చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యం సంబంధించినపుడు ఏవిధంగా చర్యలు తీసుకోవాలనే విధానంపై దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తూ ప్రజల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడమే కాకుండా పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు ఎలాంటి కార్యచరణ తీసుకోవాలనే దానిపై ఇప్పటి వరకు ఎలాంటి మాన్యువల్ తీసుకోకపోవడం బాధకారన్నారు. ఇప్పటికైనా వరదలు రాకుండా శాశ్వత పరిస్కారం కోసం కరకట్టలు కట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాష్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, మాధవరావు, లింగన్నపేట శ్రీధర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, యూత్ అధ్యక్షుడు క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, కిషన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పైడాకుల అశోక్

వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళం



నవతెలంగాణ-ములుగు

గత నాలుగురోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకృతి విలయతాండవంతో జంపన్న వాగు ఉధృతితో ముంపుకు గురై నిలువ నీడ లేక కట్టుబట్టలతో సర్వస్వం కోల్పోయి రోడ్డున బడ్డ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం వారికి నిత్యావసర సరుకులు అందించడం కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క పిలుపుమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ రూ.లక్ష సీతక్కకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం తమవంతు సాయం అందించాలని పిలుపునిచ్చారు. దాతలు ముందుకు వచ్చి ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా గుమ్మడవెల్లి లక్ష్మణ్



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా గుమ్మడవెల్లి లక్ష్మణ్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి అందించారు. తెలంగాణ రజక సంఘం సమావేశంలో జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించారు. జిల్లాఅధ్యక్షుడిగా గుమ్మడివిల్లి లక్ష్మణ్‌ను నియమించి నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షుడు వడ్డేపల్లి సారంగపాణి అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 31న మంత్రివర్గ సమావేశ భేటీలో చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశం పరిశీలించాలని కోరారు. అదేవిధంగా ఆగస్టు 3వ తేదీ నుంచి జరిగే ఉభయ సభల సమావేశాలలో ప్రధానంగా చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఒక తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రజక బంధు ప్రకటించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం కులవృత్తులకు ఇస్తున్న రూ.లక్ష ఆర్థికసాయం రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా అందించాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదురుపాక పోశం, రాష్ట్ర యూత్ భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల సదానందం, రాష్ట్ర అధికార ప్రతినిధి భిక్షపతి, హనుమంతు, మహిళా జిల్లా నాయకులు శోభ, పోషక్క, జిల్లా మండల గ్రామ మహిళా నాయకులు విద్యావంతులు మేధావులు పాల్గొన్నారు.

సింగరేణి ఓపెన్ కాస్ట్ నీటితో పంట పొలాలు ధ్వంసం

ఆందోళనలో నగరంపల్లి రైతులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని నగరపల్లి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ ఓసి3 లోని వరద నీరు నగరంపల్లి శివారు పొలాల మీదుగా వెళ్లి పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని నగరంపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఓసి3 ముందు నిరసన తెలిపారు. సర్వేనెంబర్ 318లో సుమారు 50 ఎకరాల పంట భూములు సాగు చేసుకోగా ఓపెన్ కాస్ట్ ఓసి3, కొండంపల్లి వరద నీటిని దిగువకు వదలకుండా తమ పంట పొలాలపై నుండి నీటిని వెళ్లేటట్టు కాలువలు తీయడంతో తమ పంట పొలాలు వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయి ఇసుకమేటలు పెట్టాయన్నారు. దెబ్బతిన్న పంటలను సింగరేణి అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు ఏకమై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతులు కోడారి వీరమాల్లు, మునిగాల చిలకయ్య, తొట్ల కొమురయ్య విడబోయిన రాజయ్య, తాటికంటి చేరాలు, ఈడ బోయిన మల్లేష్, పంజా రాజయ్య, పరమాల రవి, భాషబోయిన రవి, వంగ మహేందర్, విడబోయిన బద్రి, విడబోయిన రవి, చిన్న సమ్మయ్య, దొమ్మటి సాంబయ్య, సంతోష్, నగేష్ తదితరులు ఉన్నారు.

ప్రకృతి ప్రకోపం జనజీవనం అస్తవ్యస్తం

కల్వర్టులు తెగి ఇబ్బందులు



నవతెలంగాణ-మంగపేట

ప్రకతి ప్రకోపానికి వారం రోజులుగా జనజీవనం అస్తవ్యస్తం కాగా రోడ్లు తెగి గ్రామాలకు రాకపోకలులేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా మరో వైపు వరద పంటపొలాల్లో పారి పచ్చని పంటల్లో ఇసుక మేటలు వేసి రైతులు ఆగమయ్యారు. మండలంలో కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంతో పాటు కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం, బొమ్మాయిగూడెం, రమణక్కపేట, చీపురుదుబ్బ, రాజుపేట తదితర గ్రామాల్లో రోడ్లు ధ్వంసం కాగా కొత్తూరు మొట్లగూడెంలో 20 మంది రైతులకు చెందిన 50 ఎకరాలు, నర్సాపురం బోరు గౌరారం వాగు పొంగి పసుపులేటి రామకోటమ్మకు చెందిన 6 ఎకరాలు పూర్తిగా కొట్టుకుపోయి ఇసుక మేటలు వేయడంతో తీవ్ర పంట నష్టం జరిగినట్లు రైతు రాజశేఖర్ తెలిపారు. మండలంలోని చాలా చోట్ల పంటలు, రోడ్లు ధ్వంసం కాగా అధికారులు సర్వే చేసి లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు సత్వరమే చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గర్భిణీల తరలింపు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని బ్రాహ్మణపల్లి ఆసుపత్రి పరిధిలో గోదావరి ప్రవాహానికి దగ్గరగా ఉన్న గ్రామాలలో 9 నెలలు నిండి కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను ఏటూరునాగారం సామాజిక ఆసుప్రతికి తరలిస్తున్నట్లు వైద్యుడు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. శనివారం ఆస్పత్రి పరిధిలోని బ్రాహ్మణపల్లి, దోమెడ, కత్తిగూడెం, దేవనగరం గ్రామాలలో వైద్య బృంధం పర్యటించి ఆయా గ్రామాలలో నెలలు నిండిన గర్భిణీలను 102 వాహనంలో సామాజిక ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి నీటిమట్టం పెరుగుతున్నట్లు ప్రమాద హెచ్చరికలు కూడా జారీ చేసినందున గోదావరి పరివాహక గ్రామాల్లోని గర్భిణి స్త్రీలను ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు.

వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మత్తు



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పెద్దకొడపాక గ్రామం నుండి పరకాలకు వెళ్లే బీటీరోడ్డు, రోడ్డు పక్కనే ఉన్న చెరువు అలుగు పోయడంతో, భారీవరద తాకిడికి బీటీరోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో గత రెండురోజులుగా వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. శనివారం స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి జెసిబి, డోజర్ సహాయంతో కొట్టుకుపోయిన రోడ్డును మరమ్మత్తు చేయించారు. ప్రజలు వెళ్లడానికి రోడ్డు మరమ్మత్తు చేపట్టిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రాయపర్తి

ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయం దగ్గర పడుతున్నందున మండల ప్రజలు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కార్దురి రత్నాకర్ రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జిలు అష్రాఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలి

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేసియాచెల్లించాలి

బీకేఎంయూ జాతీయకార్యవర్గ సభ్యులువెంకట్రాములు



నవతెలంగాణ-హనుమకొండ

ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన అన్ని విధాలుగా ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. కనీవిని ఎరగని రీతిలో అపార నష్టం జరిగిందని ఎంతోమంది తమ ప్రాణాలు కోల్పోయారని పశువులు మృత్యువాత పడ్డాయని, పంట పొలాలు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయని వేలాది ఇండ్లు నేలమట్టమై నిరాశ్రయులైనారని మోరంచపల్లిలాంటి ఎన్నో గ్రామాలు, పట్టణాలలోని అనేక కాలనీలు నీట మునిగి ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముందు చూపుతో ప్రభుత్వ యంత్రాంగం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంవలన ఇంతటి విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులవారు, పట్టణాల్లోని కాలనీవాసులు సర్వస్వం కోల్పోవడంతో కన్నీళ్లే మిగిలాయన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రతి బాధిత కుటుంబానికి తాత్కాలిక సహాయంగా రూ.30వేల ఆర్థిక సహాయం, 30 కిలోల బియ్యం ఇతర వంట సామాగ్రి అందించాలని, పంట పొలాల్లో నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లుకోల్పోయినవారికి ఇండ్ల నిర్మాణం చేయాలని, మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియో చెల్లించాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భగీరథ నీటి కోసం విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామ శివారులో మిషన్ భగీరథ గ్రీడ్ కోసం వేసిన 6 విద్యుత్ స్తంభాలు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పడిపోయాయి. విషయం తెలుసుకున్న డిఈ సౌమ్యనాయక్, ఏడి దేవేందర్ నాయక్, ఏఈ రాజ్‌కుమార్‌లు సందర్శించి పరిశీలించారు. విద్యుత్ సరఫరాలేకపోతే భగీరథ నీరు ప్రజలకు అందించలేమని గుర్తించి, హుటాహుటిన మిషన్‌భగీరథ ఎక్స్‌ప్రెస్‌లైన్ ఏర్పాటు చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. చలివాగు ప్రాజెక్టు వద్ద 33 కేవీ విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో వాటిని కూడా పరిశీలించారు. అతి త్వరలో పునరుద్ధరణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సంతోష్, గ్రామహెల్పర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్ కుటుంబాన్ని విద్యుత్ సంస్థ ఆదుకోవాలి

రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

స్టోర్ హమాలీ ఊరుబండి నిరంజన్ కుటుంబాన్ని విద్యుత్‌సంస్థ ఆదుకోవాలని, రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌పీడీసీఎల్ సంస్థలో రోజు మాదిరిగానే హమాలీ వి ధి నిర్వహణలో భాగంగా స్టోర్‌లో చెట్లుకొట్టి శుభ్రం చేయడం జరిగిందన్నారు. పని ముగించుకొని మధ్యాహ్న భోజనం కోసం విశ్రాంతి గదికి రావడంతో హమాలీ కార్మికుడు ఊరుబండి నిరంజన్ (46) ఆరోగ్యం బాగాలేదని తోటి కార్మికులకు చెప్పగా దగ్గరలో ఆర్ఎంపీ దగ్గరకు తీసుకువెళ్లగా బీపీ తక్కువగా ఉందని, ఓఆర్ఎస్ తాగించమని సూచించడంతో అతనికి తాగించిన తరువాత తగ్గకపోగా శరీరం అంత చల్లబడిపోయాని తెలిపారు. అంతేకాకుండా కాళ్లుచేతులు బిగుసుకు పోవడం వల్ల డ్యూటీలో విద్యుత్ అధికారులు రోహిణి ఆసుపత్రికి తరలించగా అప్పటికే నిరంజన్ చనిపోయినట్లు వైద్యులు చెప్పినట్లు ఆయన తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవడమే కాకుండా ఎంజీఎం మార్చురీలోని నిరంజన్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు, ఎక్స్‌గ్రేషియా కింద రూ.20 లక్షలు అందజేయాలని, కార్మికుడి భార్యకు విద్యుత్ సంస్థలో ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఆహ్వానం



నవతెలంగాణ- హన్మకొండ

తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ఆగస్టు 10లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలుగు వెలుగు సాహితీ వేదిక (టివిఎస్వీ) వరంగల్‌సిటీ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తెలిపారు. శనివారం ఆయన హనుమకొండ నేషనల్ సోషల్ వర్క్ కార్యాలయంలో మాట్లాడారు. నేషనల్ సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూఢిల్లీ సౌత్ ఇండియన్ శాఖ,తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుండి తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నత్యం, భరతనాట్యం, కూచిపూడి నత్యం, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, ఒగ్గుకథ, బుర్రకథ, రంగస్థలం, జ్యోతిష్యంవాస్తు, యోగా, డోలక్, హార్మోనియం, భజన రంగం, సామాజిక రంగం, సేవారంగం, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా ప్రతినిధులు తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబడవన్నారు. తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్,విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ పురస్కారాలు ప్రధానం చేసే తేదీని, వేదికను త్వరలో ప్రకటిస్తామని విష్ణువర్ధన్ తెలిపారు. పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిసకావద్దు : ఎస్ఐ



నవతెలంగాణ-కాశిబుగ్గ

యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో పయనించాలని ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్ కోరారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ. రంగనాథ్ ఆదేశాల మేరకు శనివారం ఏనుమా ముల పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆపద సమయాలలో 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. గుట్కా గంజాయి రవాణా చేసినట్లు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

కార్యక్ర మంలో వరంగల్ పిఎసిఎస్ డైరెక్టర్ కొండ కుమారస్వామి, బిఆర్ఎస్ పార్టీ ఎన్టీఆ ర్‌నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, అంకేశ్వర సతీష్, శ్యామ్ వెంకటేశ్వర్లు రవి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో రూ.206.37 కోట్ల నష్టం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో గత ఐదురోజులుగా కురిసిన 58.9 సెంటీమీటర్ల వర్షపాతంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రాథమికంగా జిల్లాలో 206.37 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. శనివారం సాయంత్రం హన్మ కొండ జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రావిణ్యల ఆధ్వర్యంలో వరద నష్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలకు ఆరుగురు మృతి చెందగా 26 పశువులు మృతి చెందాయి. 41 చెరువులు దెబ్బతిన్నాయి. పంచాయతీరాజ్ శాఖకు చెందిన 61 రోడ్లు సుమారు 138.78 కి.మీ. మేరకు దెబ్బతిన్నాయి. వీటితో రూ.59.31 కోట్ల నష్టం వాటిల్లింది. అదేవిధంగా ఆర్అండ్‌బీ శాఖకు చెందిన 22 రోడ్లు సుమారు 8.9 కి.మీ. మేరకు దెబ్బతిన్నాయి. వీటితో రూ.40.32 కోట్ల నష్టం మేర వాటిల్లింది. జిల్లాలో భారీవర్షాలకు 231 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 15 పంచాయతీరాజ్‌కు చెందిన బ్రిడ్జిలు, 32 నాళాలు ధ్వంసమయ్యాయి. వీటితో రూ.40.10 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. జిల్లాలో భారీ వర్షాలకు పత్తి 517 ఎకరాలలో వరి 567 ఎకరాలలో నష్టం వాటిల్లింది. వీటికి గాను రూ.1.08 కోట్లు నష్టం వాటిల్లింది. వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 25 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. 3,850 మంది వరద బాధితులకు ఈ కేంద్రాలలో పునరావాసం కల్పించారు. వీరికి భోజనంతోపాటు తాగునీటి వసతి కల్పించారు. నగరంలో మూడు రెస్క్యూటీములను ఏర్పాటు చేయడం వల్ల ఆ బృందాలు 386 మందిని రక్షించారు.



విద్యుత్ శాఖకు రూ.64.74 కోట్ల నష్టం

భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 851 విద్యుత్ స్తంబాలతో పాటు పలు ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తెగిపోయి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు సుమారు రూ.64.74 కోట్ల నష్టం జరిగింది.

జలదిగ్బందంలో గోదావరి పరివాహక ప్రాంతం

పడవ సహాయంతో నిండు గర్భిణీ హాస్పిటల్‌కి తరలింపు

నవతెలంగాణ-వాజేడు

గోదావరి ఉదతం గా ప్రవహిస్తుండటం తో వాజేడు మండలంలో గోదావరి పరివాహక ప్రాంతం పూర్తిగా వరద ముంపుకు గురై సముద్రాన్ని తలపిస్తుంది. వరద ఉధతితో మండలంలో వాజేడు మీదుగా చీకుపల్లి, గొల్లగూడెం,కష్టాపురం కడెకల్ గ్రామాలకు వెళ్లే జాతీయ రహదారి పై వున్న ఇసుక వాగు బ్రిడ్జి, కష్టాపురం కడెకల్ గ్రామాల మధ్య వున్న బ్రిడ్జిలపై గోదావరి వరద కొనసాగడంతో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.వాజేడు, సుందరయ్య కాలనీ, గుమ్మడి దొడ్డి, దూలపురం గ్రామాల్లో పాక్షికంగా ఇళ్ల చుట్టు నీరు చేరటం తో ముందస్తు గా వారిని పునరావాస కేంద్రాలలోకి తరలించారు. ముంపు గ్రామాల్లో పరిస్థితులపై తహసీల్దార్ సర్వర్ పాషా సమీక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూన్నారు. గోదావరి ప్రవాహం పెరిగే అవకాశం వున్నందు వలన ముంపు గ్రామాల ప్రజలను తరలించేందుకు సిద్ధం చేశారు. ముంపు ప్రభావం లేని గ్రామాల ప్రజలను బయటకు రాకుండా చూడాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు.అత్యవసర పరిస్థితులలో ప్రయాణికులను పడవల సహాయం తో తరలించేందుకు పడవలను సిద్ధం చేశారు. గంగారం గ్రామానికి చెందిన ఆలం సౌందర్య అనే గర్భిణీ స్త్రీకి పురిటి నొప్పులు రావడంతో విషయం తెలుసుకున్న అధికారులు పడవ సహాయంతో ముంపు ప్రాంతాల నుండి తరలించి వాజేడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.మరొక బాధితుడు ధర్మవరం గ్రామానికి చెందిన ఒడిశెల సురేష్ (బిపి) పక్షవాత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని పడవలో దాటించి హన్మకొండ వైద్యాశాలకు తరలించేందుకీ కృషి చేశారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సర్వర్ పాషా, ఎస్సై వెంకటేశ్వర రావు, ఎంపీవో శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.



మోరంచ వరద ఉధృతిలో

కొట్టుకు పోయిన రెండు మృతదేహాలు లభ్యం

డ్రోన్ సహాయంతో మృతదేహాల ఆచూకీ

మృతదేహాలను మోసిన పోలీసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

మోరంచ వాగు ఉదతితో 2 రోజుల క్రితం వరదలో గల్లంతైన నలుగురిలో ఇద్దరి మతదేహాల ఆచూకీ శనివారం లభ్యమైంది. జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ ఆదేశాలతో వరదలో కొట్టుకుపోయిన వ్యక్తుల కోసం డిఎస్పీ ఏ. రాములు నేతత్వంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేయగా, పోలీసు బందాలు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. మోరంచ వాగు పరిసర ప్రాంత ప్రజలను అలర్ట్ చేసి, పోలీసు శాఖ డ్రోన్ కెమెరా ద్వారా సెర్చ్ చేయగా మోరంచ గ్రామానికి చెందిన 70 ఏళ్ల వయసు గల గొర్రె ఒదిరెడ్డి మతదేహాన్ని చిట్యాల మండలం ఒడితల గ్రామ శివారులో గుర్తించగా, 60 ఏళ్ల వయసు గల మోరంచ గ్రామానికి చెందిన గంగిడి సరోజన మతదేహాన్ని ఎస్ఎం కొత్తపల్లి శివారులోని సోలిపేట తాళ్ళ శివారులో గుర్తించారు. రెండు రోజుల నుంచి నీటిలో మతదేహాలు ఉండటంతో, శవాలను తరలించడానికి ఎవరూ ముందుకు రాకపోవడం తో భూపాలపల్లి సీఐ, రామ్ నర్సింహ రెడ్డి, చిట్యాల ఎస్సై రమేష్, గ్రామస్తులను మోటివెట్ చేసి, వారు స్వయంగా మతదేహాలను మోశారు. మోరంచ వాగు వరదలో గల్లంతైన మిగతా ఇద్దరి కోసం ఎన్‌డిఆర్ఎఫ్, గజ ఈతాగాళ్లు, పోలీసు శాఖ డ్రోన్, జిల్లా పోలీసులతో గాలింపు చర్యలు కొనసాగుతాయని ఎస్పి పుల్లా కరుణాకర్ పేర్కొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన కొండా దంపతులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వడివిజన్ మార్కండేయకాలనీకి చెందిన కుంట్ల రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక శ్రీధర్ మృతురాలి కుటుంబ పరిస్థితులు తెలపడంతో శనివారం మాజీ మంత్రి కొండాసురేఖ, మాజీఎమ్మెల్సీ కొండామురళీధర్‌రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉండామని, కుటుంబసభ్యులు అధైర్య పడొద్దని మనోధైర్యాన్ని నింపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన ఎండి. జాఫర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వరద ముంపు ప్రాంతాల పరిశీలన...

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మార్కండేయ కాలనీ, మైనార్టీ కాలనీ,వీవర్స్‌కాలనీ ప్రాంతాలు నీట మునుగడంతో, ముంపు ప్రాంతాల ప్రజలను పరామర్శించి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ చిలుక శ్రీధర్, టీపీసిసి మెంబర్ నల్గొండ రమేష్, సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళీ గౌడ్, జన్ను, నూతన ప్రసాద్, గిరి గిరి పుష్ప, బోట్ల ప్రసాద్, కత్తెరసాల వేణుగోపాల్, దాసరి రాజేష్, బత్తుల వినోద్, సాజిద్, బేరుగు సదా శివ, కురిమెల్ల సంపత్, శేర్ల కిషోర్,దొంతుల రాజేష్, తూర్పు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మైనార్టీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

మైనారిటీల అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తున్నామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం ఓసిటీ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ తూర్పు నియోజకవర్గానికి చెందిన 125 మంది లబ్దిదారులకు రూ.1,25,14,500ల విలువైన షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డకు పెళ్లి ఆర్థిక భారం కాకూడదని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచన చేసి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మొహరం పండగ సందర్భంగా లబ్దిదారుల ఇళ్లల్లో మరింత వెలుగులు నిండుతాయని అన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకం, ప్రతి మోమున చిరునవ్వు నిలపడమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నీటమునిగిన ప్రాంతాలలో పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టేమని, బాధిత కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందించడమే తనమొదటి ఎజెండా అని, ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటీఆర్ ల సహకారంతో రూ.75 కోట్లతో నూతన బస్ స్టేషన్, నూతన జిల్లా కలెక్టరేట్ రూ.1250 కోట్లతో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, మరెన్నో అభివద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల కోసం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థికి రూ. ఒక లక్ష 20వేల వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. త్యాగానికి ప్రతీక మొహరం అని రాష్ట్రవ్యాప్తంగా హిందూ,ముస్లింలు కలిసి నిర్వహించే పీర్ల ఊరేగింపు ప్రజల మధ్య సమైక్యతను పెంచుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి తూర్పు నుండి తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నరేందర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, దిడ్డి కుమారస్వామి, వస్కుల బాబు, సురేష్ జోషి, కావటి కవిత, ఎండి పూరన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ

రానున్న ఎన్నికల దృష్ట్యా ఈతొంభై రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకువెళుతూ అత్యంత కీలకంగా పనిచేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ పార్టీ మనది ప్రతీఇంట్లో సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన వారు ఉన్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివద్ధి కొరకుఅద్భుతంగా కృషిచేస్తున్న ప్రభుత్వ పని తీరును గ్రౌండ్‌లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఒకప్పుడు అసలు పట్టింపేలేని పల్లెలు నేడు కేసీఆర్ పాలనలో పచ్చదనం పారిశుద్యంతో కళకళలాడుతున్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు అందరి ఐక్యత సహాయ సహకారాలతోనే అనేక పైలెట్ ప్రాజెక్టులకు కేంద్ర బిందువుగా ఈ స్థాయిలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పీటీసీ సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘాన్ని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారంరాము, గుంటుక సోమయ్య, కొమ్ము రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.



అధికారుల నిర్లక్ష్యంతోనే భద్రకాళి చెరువుకు బుంగ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు బాబు



నవతెలంగాణ-వరంగల్

అధికారుల నిర్లక్ష్యంతోనే భద్రకాళి చెరువుకు బుంగపడిందని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబు అన్నారు. శనివారం భద్రకాళి చెరువుకట్ట వద్దకువెళ్లి పరిశీలించారు. అనంతరం సింగారపు బాబు మాట్లాడుతూ భద్రకాళి చెరువు కట్ట తెగిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే అని అన్నారు. బండ్ అభివృద్ధి పనులు పోతనగర్ దగ్గరకు రాగానే ఆపడం జరిగిందని విమర్శించారు. అభివృద్ధి పనులు పూర్తి అయితే కట్ట తెగిపోకుండా ఉండేదని అన్నారు. భద్రకాళి బండ్ అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిం దని,వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు యాదగిరి,గజ్జిరాజు, జన్ను శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

అన్నివర్గాలకు అండగా ప్రభుత్వం : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్నివర్గాల వారికి అండగా ఉంటుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని 8మంది ముస్లిం మైనారిటీ లబ్ధిదారులకు రూ.10లక్షల విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో మరో 120 మైనారిటీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరుచేశారని తెలిపారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీటవేసి వారి ఆర్థికాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు రకాల సంక్షేమ, అభివద్ధి పథకాల ద్వారా అనేక కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని అని అన్నారు. ముస్లిం మైనారిటీల కార్పొరేషన్ అర్జీదారులు రానున్న ఆగస్టు 15లోపు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మండలస్థాయిలో జరుగుతుందని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట ఎంపీటీసీ షేక్ సుబాన్ బీ-మౌలానా, మైనార్టీ మండల నాయకులు మహ్మద్ అజహర్,గులాం మహ్మద్, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో సినారే జయంతి



నవతెలంగాణ-సుబేదారి

జ్ఞానపీఠ అవార్డుగ్రహీత కవి, విమర్శకుడు ప్రముఖ సాహిత్యవేత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి వేడుక శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన వేడుకను నిర్వహించారు. ముందుగా సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ యాస భాష ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి నారాయణరెడ్డి అని ఆయన అన్నారు. డాక్టర్ నారాయణరెడ్డి కవి విమర్శకుడే కాకుండా మంచి పరిపాలన దక్షత గల వ్యక్తి అని, తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పనిచేసిన గొప్ప నాయకుడన్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను తన సాహిత్య రూపంలో ప్రజలను చైతన్యవంతులనుచేశాడని, సినీ గేయ రచనలో నారాయణరెడ్డి తనకు తాను చాటి అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానం తన సాహిత్యంలో పొందుపరిచారన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రారాజు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సదాశివ్ బోధనేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో, కెజీబివిలో, మోడల్ స్కూల్స్‌లోకి డిఇఓ అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేస్తూ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి 48 రోజులు గడుస్తున్నప్పటికీ యూనిఫామ్ ఇవ్వలేదు, ఆశ్రమ పాఠశాలలో, కెజిబివిలు పాఠ్యపుస్తకాలు రాలేదు. మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టీచర్ పోస్టులు భర్తీ కాలేదు, ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కారం చేయకుండా సమస్యలు గురించి తెలుసుకోని పోరాడేవారిని రావోద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. సిఎం మనుమడే గచ్చిబౌలి బాలికల పాఠశాల గురించి వివరించి టాయిలెట్స్ లేకపోవడంతో కొన్ని నిధులు పెట్టి మరమ్మతులు చేశారు. ఆలాంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. కెజిబివిలను కళాశాలకు అప్ గ్రేడ్ చేసి కనీసం భవనాలు లేకుండా పాఠశాలలోనే తరగతులు, డార్మెటరి నిర్వహిస్తున్న ఈ దేవసేవ గారు ఎక్కడ పర్యటించలేదని మోడల్ పాఠశాలలో కనీసం టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేజీబీవీల్లో సరైన సదుపాయాలు టాయిలెట్స్, బాత్‌రూమ్స్ నిర్మాణం ఉండదు. 'మన ఊరు-మనబస్తీ-మనబడి' పేరుతో వచ్చిన నిధులు గుత్తేదారులు యథేచ్ఛగా బిల్లులు పెట్టి దోచుకుంటుటే చోద్యం చూస్తున్నా రే తప్ప కనీసం విచారణ చేయడం లేద నీ. విద్యాశాఖ డైరెక్టర్ తక్షణమే మన ఊరు, మన బస్తీ, మనబడి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు.

విపత్తులో ప్రజలకు సేవలందిస్తాం

మాజీ సైనికుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు వరదల్లో చిక్కుకున్న ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికుల ఆధ్వర్యంలో సేవలు అందిస్తామని రాష్ట్ర మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు.శనివారం హైదరాబాద్‌లో హోం మినిస్టర్ మొహమ్మద్ మహబూబ్ అలీని రాష్ట్ర మాజీ సైనికుల కమిటీ బందం మర్యాదపూర్వకంగా కలిసి దేశంకోసం సేవచేసాం అదేవిదంగా విపత్తులో చిక్కుకున్న రాష్ట్రంలో నాలుగు మూలాల ప్రజలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని హోంమినిస్టర్‌కు తెలిపారు. ఎక్కడ ఎవసరం వచ్చిన మా ఆర్మీ సైనికులు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆదేశాలు ఇస్తే చాలు అమలు చేస్తామని అన్నారు. వరదలో చిక్కుకున్న ప్రజలకు మా ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షిస్తామని అన్నారు. హోం మినిస్టర్ ఆర్మీ బృందాన్ని అభినందించి మీ సేవలను వినియోగించుకుంటామని అన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బిక్షపతి ముదిరాజ్ జనరల్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, చైర్మన్ భూపతి రెడ్డి, వైస్ చైర్మన్ ప్రదీప్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని గ్రామ పెద్దచెరువు వరదలో మృతదేహం కొట్టుకు వచ్చి పక్కనే గల చింతలపెల్లి భీమా రావు వ్యవసాయ పొలంలోని ఒడ్డు పై పడి ఉంది. స్థానిక రైతులు గమనించి స్థానిక వీఆర్ఏ అంబి వనితకి సమాచారం అందించారు. వెంటనే వీఆర్ఏ ఆ ప్రదేశానికి వెళ్లి చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శివకృష్ణ చేరుకొని దర్యాప్తు చేయగా ఒక 55 నుండి 60 ఏళ్ల మహిళా మృతదేహంగా గుర్తించారు. మృతురాలి ఒంటిపై పింక్‌కలర్ జాకెట్, చేతికి పచ్చగాజులు ఉన్నాయనిపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వరద ముంపుకు శాశ్వత చర్యలు చేపట్టాలి
ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో వరదముంపుకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశించారు.వరదముంపకు గురైన సెయింట్‌మేరీస్, హైదరాబాదు రోడ్డు కురుమవాడ ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. డ్రైనేజీ బ్లాక్‌లను దగ్గరుండి సిబ్బందితో తొలగింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ పట్టణంలోని కాలనీలో ముంపుకు గురి కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలన్నారు.అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంల ఎమ్మెల్యేతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

600 కేజీల బెల్లం, 80 కేజీల పట్టిక పట్టివేత



నవతెలంగాణ-తొర్రూరు

నిషేధిత బెల్లం పట్టిక రవాణా చేస్తున్న కారును స్వాధీనపరచుకొని వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శుక్రవారం రాత్రి తొర్రూర్‌లో చోటుచేసుకుంది. ఎక్సైజ్ సీఐ భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద వంగర మండలం ఎల్బి తండా కు చెందిన జాటో రాజు తన మారుతి కారులో 600 కిలోల నల్ల బెల్లం, 80 కేజీల పట్టిక రవాణా చేస్తూ తొర్రూరులో టాస్క్ ఫోర్స్ అధికారులకు చిక్కాడని తెలిపారు. ఇట్టి బెల్లాన్ని గుడుంబా తయారీ కోసం చుట్టుపక్కల గ్రామాలలో తండలలో విక్రయించేవాడని, అతని నుండి బెల్లం, పట్టిక, కారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎస్సై వెంకటేశ్వర్లు, స్థానిక సీఐ భాస్కరరావు, ఎస్సై రవళి సిబ్బంది పాల్గొన్నారు.



గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘనుపూర్ నియోజకవర్గం రిజర్వాయర్ల హబ్ నవాబుపేట రిజర్వాయర్ నా హాయంలో నిర్మితమవడం నా పూర్వజన్మసుకతమని ఎమ్మెల్యే డా.రాజయ్య అన్నారు.శనివారం గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో మత్తడిపడి అలుగు పోస్తున్న నవాబుపేట రిజర్వాయర్‌ను ఈ రోజు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య నవాబుపేట రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించి రిజర్వాయర్‌ను పరిశీలించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబుపేట రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం 0.24 టి.ఎం.సిలు కాబట్టి రిజర్వాయర్‌లోకి ఎక్కువగా నీరు వచ్చి చేరుతుండడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండడం కోసం సరుప్లస్ వాటర్ ను క్రిందికి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం మత్తడి పై నుండి 3 ఫీట్ల ఎత్తులో సరుప్లస్ వాటర్ క్రిందికి పోతుందని తెలిపారు.ఈ రిజర్వాయర్ ద్వారా 53400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గంలో ధర్మసాగర్ రిజర్వాయర్, ఉప్పుగల్ రిజర్వాయర్ గండిరామారం రిజర్వాయర్, ఘనుపూర్ రిజర్వాయర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్, చిటకోడూరు రిజర్వాయర్ నవాబుపేట రిజర్వాయర్‌లతో స్టేషన్‌ఘనుపూర్ నియోజకవర్గం రిజర్వాయర్లకు నిలయమై రిజర్వాయర్ల హబ్ ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ బి.జయరాజేశ్వర్, ఎంపిటిసి సిద్దులు ,మంగమ్మయాదగిరి,రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బంది పడవద్దు : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజలు ఎవరు కూడా ఇబ్బందుల పాలు కావద్దని మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు మండలంలోని వావిలాల ఆలేరు రావిరాల తొర్రూరు మహబూబాద్ ప్రధాన రహదారుల లోవెల్ రోడ్డులను ఆయా గ్రామాల సర్పంచ్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో నీరు బాగా కుదురుతంగా ప్రవహిస్తూ చెరువులు కుంటలు నిండి మతాలు పోస్తున్నాయని ప్రజలు ఎవరు కూడా ప్రమాదాలు పొంచి ఉన్న స్థలాలకు వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు ప్రజలకు ఏ ఇబ్బందులు కలవద్దని ఉద్దేశంతో ఎప్పటికప్పుడు ప్రజలను కలుస్తూ అధికారులతో మాట్లాడుతూ పరిశీలిస్తున్నారని అన్నారు మీకు ఎలాంటి ఇబ్బంది కలిగిన నాకు చెప్పిన లేదా అధికారులకు చెప్పిన పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు గ్రామాలలో వర్షాలకు కొంతమంది ఇల్లు దెబ్బతిని కూలిపోయాయని తెలుస్తుందని అన్నారు వారిని ఆదుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచులు యాదగిరి రెడ్డి అనిల్ బొల్లెపల్లి శ్రీనివాస్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

పేదలకు బియ్యం కూరగాయల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కాలనీ కు చెందిన ప్రజలు అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ కాలనీకి వెళ్లి వారికి బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు.శనివారం మహబూబాబాద్ పట్టణంలోని కాలనీకి వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. కాలనీలో 100 కుటుంబాలకు బియ్యం మరియు కూరగాయలు పంపిణీ చేశారు.అనంతరం బలరాం నాయక్ మాట్లాడారు.పేద ప్రజల కష్టాలను తీర్చేందుకే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు. ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని ఎవరికి ఆపద వచ్చినా తాను అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్,గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సునావత్ రమేష్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సారీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్,సీనియర్ నాయకురాలు సత్య మనోరమ్మ,ఎండిహరున్,రంశెట్టి,వీరేందర్, వేల్పుల విష్ణు, భూక్యా శ్రీనివాస్ నాయక్, సుర్నేని రాము,విజయ,అరుణ్ నాయక్, ఫరూక్ పాల్గొన్నారు.

వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి
పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జావిద్

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌లో వెనుకబడిన తరగతుల బాలికలకు,షెడ్యూల్ కులాల బాలికలకు సొంత హాస్టల్ భవనాలు నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఎస్కే జావీద్ అన్నారు.తొర్రూరులోని ఎస్సీ, బీసీ బాలికల హాస్టల్‌లో శనివారం పి డి ఎస్ యు ప్రతినిధి బందం పరిశీలన చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ గర్ల్స్ కోసం డివిజన్ కేంద్రమైన తోర్రూరులో సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. కిరాయి భవనాలలో అనేక సమస్యల మధ్య విద్యార్థినిల చదువులు సాగుతున్నాయని ఉన్నత అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే సొంత భవనాలను నిర్మించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అ సౌకర్యాలతో అద్దె భవనాలలో మంచినీటి కొరత, బాత్రూంలో కొరత, బెడ్స్ కొరత తీవ్రంగా ఉందన్నారు. ఇలాంటి సమస్యతో చదవలేని విద్యార్థినిలు తమ చదువులను మానుకొని ఇల్లాలకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులకు 30% ఉన్న వేతనాలపై పెంచుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు ఎందుకు పెంచరని ప్రశ్నించారు. బంగారు తెలంగాణలో హాస్టల్ విద్యార్థులు పోషకాలు లేని ఆహారాన్ని తినటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు పెరిగిన ధరల కలిగినంగా మెస్‌చార్జీలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అద్దె భవనాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని లేదంటే ఉద్యమం ఉదతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భరత్, గోపీచంద్, అరవింద తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లలో నీరు చేరిన బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో అకాల వర్షం వల్ల మెయిన్ బజార్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇళ్లలో,షాప్స్‌లో నీరునిలిచి ప్రజలు తీవ్రంగాఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశవరరావు వెంటనే మాజీ కేద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ కి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వారి ఇళ్లలు,షాప్స్ పరిశీలించి కలెక్టర్ కి చెప్పి వాళ్లకు పరిష్కారం అని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ప్రజలకు మరింత ఇబ్బంది కలుగుతుందని,మళ్ళీ వర్షం వస్తె ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇళ్ళల్లో, షాప్స్‌లలో నీరు వెళ్తుందని తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల షాప్స్ వారికి తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల కోశాధికారి చిదురాల వసంత్ రావు,సీనియర్ నాయకులు బాలునాయక్,ఎండి తాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అల్లం గణేష్, షేక్ ముజ్జు బొడ విక్కి, రామచంద్రు,రాంబాబు, ప్రేమ్, ఎండి రషీద్ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు అజిత్ రెడ్డి, సమీర్, సేవల్,తరుణ్ నాయక్, హరికృష్ణ, అఖిల్, కుమార్ పాల్గొన్నారు.

పోరాటాలే ఏకైక మార్గం : మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి పిలుపు

నవతెలంగాణ-జనగామ



ఆర్టీసీ సంస్థ రక్షణకై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కార్మికులు ఐక్య పోరాటాలతోనే సాధ్యమని జనగామ జిల్లా సిపిఐ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జనగామలోని గబ్బేట గోపాల్ రెడ్డి భవనంలో సిపిఐ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల సమస్యల పరిష్కారం రౌండ్ టేబుల్ సమావేశానికి రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలని కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే 35% ప్రైవేటు బస్సులను ప్రైవేటు యజమానులకు అనుమతి ఇచ్చారని, మంచి రోడ్లను వారికి ఇచ్చి దెబ్బతిన్న రోడ్లను ఆర్టీసీ దగ్గర ఉంచుకొని కార్మికులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని రాజారెడ్డి అన్నారు. ప్రజలకు చేరువ కావలసినటువంటి ఆర్టీసీ బస్సులను అన్ని గ్రామాలకు పంపకపోవడమే కాకుండా 290 రూట్స్ కు బస్సులు బంద్ చేశారని, ఆర్టీసీకి ఇచ్చిన ఏ ఒక్క హామీని అది కార్మికుల సమస్యలు కానీ బస్సుల సమస్యలు గానీ పరిష్కరించకపోవడమే కాకుండా, ఆర్టీసీకి ఇవ్వవలసిన బకాయిలను ఈరోజు వరకు ఇవ్వకపోవడం, తుదకు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్, సొసైటీ పండును కూడా వాడుకొని వాటిలో జమ చేయకపోవడం చూస్తుంటే ప్రభుత్వ పాలసీ చాలా స్పష్టంగానే అర్థమవుతుందని,ఆర్టీసీ దివాళి తీయించి కార్మికులను బజారు పడేవేసే లక్ష్యంతో ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, ఈరోజు వరకు కార్మికులకు గుర్తింపు పొందిన యూనియన్ ఎన్నికలు జరపమని ఎన్నిసార్లు విన్నపించుకున్న పట్టించుకోకపోవడం ఆర్టీసీ వ్యతిరేక కార్మిక వ్యతిరేక చర్యలు పాలుపడ్డాన్ని కార్మికులు సంఘటితమై పోరాటం సిద్ధం కావాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశములో ఆర్టీసీ పరిరక్షణ కొరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు,రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ మీ సమస్యల సాధన కోసం మా వంతు ప్రత్యక్ష తోడ్పాటున అందిస్తామని మాట్లాడిన ప్రముఖులు,సామాజిక కార్యకర్త అడ్వకేట్ సాదిక్ అలీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగాల ఉపేందర్ , జిల్లా కోఆర్డినేటర్ జేరిపోతుల సుధాకర్, బొట్ల మహేష్ గువ్వల రవి, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపెల్లి జనార్ధన్, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరు సోమయ్య, ఆర్టీసీ జనగామ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏదునూరి శ్రీనివాస్, జురుసు శ్రీనివాస్, గుగులోత్ ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు ఎనగందుల సతీష్, గోల్కొండ నాగరాజు కొంపెల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.

తెలంగాణలో మణిపూర్ కుట్రలకు తెరలేపిన బీజేపీ

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు ప్రకటించడాన్ని సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధిపొందేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని ఆరోపించారు. ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హోమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హోమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన తెగల ప్రజల పై దాడులు, హత్యలు, మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలకు పాల్పడుతుంటే కనీసం ఖండించకూడా మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా సోయం బాబురావు మారాడని విమర్శించారు. ఒకవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన హక్కులకు భంగం కలిగే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టెందుకు నిన్న పార్లమెంట్‌లో చట్టం చేస్తే కనీసం పార్లమెంట్లో వ్యతిరేకించలేదని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గిరిజనులు పోరాడకుండా పక్కదారి పట్టించాలానే ఉద్దేశంతోనే బిజెపి పార్టీ ఇటువంటి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి 45 మంది బీజేపీ పార్లమెంట్ సభ్యుల సంతకాలతో మెమరాండం ఇచ్చారని, ఇప్పుడు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, గిరిజన వ్యవారాల శాఖ మంత్రులకు మెమొరాండం ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీ గిరిజనులను తొలగించడం సాధ్యం కాదని సోయం బాబురావుకు తెలిసినా ఆదివాసి గిరిజనులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే బిజెపి నాటకం ఆడుతోందన్నారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సోయం బాబురావు వ్యాఖ్యలపై గిరిజన తెగల మధ్య ఘర్షణ జరిగితే అందుకు బిజెపి పార్టీనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు లక్ష్మా నాయక్, నాగేంద్ర నాయక్, చిరంజీవి నాయక్, నాగ నాయక్, రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ సుజాత మృతి బాధాకరం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం మాజీ ఎంపీటీసీ బొమ్మెర సుజాత (54) అనారోగ్యంతోమతి చెందడం చాలా బాధాకరమని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, స్థానిక సర్పంచ్ బొమ్మర అశోక్ గౌడ్‌లు విచారం వ్యక్తం చేశారు. శనివారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమె భర్త మాజీ సర్పంచ్ బొమ్మెర ఎల్లా గౌడ్ ఇరువురు తమదైన శైలిలో గ్రామాభివద్ధికి పాటుపడ్డారన్నారు. ఆయన భార్యను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు భూముల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండెబోయిన బాలకృష్ణ నెల్లికుదుర్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బొమ్మెర అనిల్ గౌడ్, నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి, గడ్డల రాము, పబ్బోజు వెంకన్న,గొల్లపల్లి సంపత్‌తో పాటు గ్రామస్తులు ఉన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

నవతెలంగాణ-పెద్దవంగర



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని అవుతాపురం-కొడకండ్ల ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని, వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు ఈ రహదారి గుండా ప్రయాణం సాగిస్తూ ఉంటారు. రైతులు, విద్యార్థులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులు చూసి రాజమాన్ సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్ తమ సొంత ఖర్చులతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ఈ రహదారి వెంట వెళ్ళే వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలగినట్లు అయింది. కాగా గత రెండేళ్ల క్రితం వర్షాలకు ఇదే ప్రాంతంలో రోడ్డు మరమ్మతులు గురికాగా, గతంలో కూడా వీరే తమ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. సర్పంచ్, వైస్ ఎంపీపీ రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు దెబ్బతిన్నప్పుడల్లా అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, కొడకండ్లకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇటీవల కురుస్తున్న వర్షాలతో కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకోమంటే వదిలి, కాళేశ్వరం పేరిట కోట్ల రూపాయల నిధులు గోదావరి పాల్జేసిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయ రామారావు ధ్వజమెత్తారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంతో 51వేల ఎకరాలు పండించామని, చెప్తున్న కేసీఆర్ లక్షా30వేల వ్యయం అప్పు ఎలా తీరిందని ప్రశ్నించారు. దగాకోరు, జూటా మాటలు చెప్పడం తప్ప, కుంభవృష్టి వర్షంలో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. గత 50 సంవత్సరాలలో ఎన్నడు కురువని విధంగా వర్షపాతం అపారమైన నష్టం, రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా 27 మంది అనధికారికంగా చూస్తే వందపైగా దురదృష్ట వశాత్తూ చనిపోయి ఉండవచ్చని అన్నారు. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా నష్టం జరిగిందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వ్యవసాయ కుటుంబాలు పశుపక్షాదులు నష్టం విపరీతంగా వాటిలిందని అన్నారు. పార్టీల కతీతంగా వరద ప్రాంతాల్లో పర్యటించిన వారికి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రవాణా సౌకర్యం స్తంభించిందని ఆదిలాబాద్, కరీంనగర్ విపత్తు అంచనా వేయలేని పరిస్థితిలో ఉందని, తక్షణమే ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా విధానపరమైన చర్యలు ఇప్పటివరకు చెపట్టకపోవడం శోచనీయమన్నారు. డబల్ ఇండ్ల పేరిట రూ. 6లక్షల వ్యయంతో ఇల్లు కట్టానని చెబుతున్న కేసీఆర్, ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులకు రూ. 6 లక్షల రూపాయల చొప్పున తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై నికరజలాలు లభ్యమయ్యే 200 టీఎంసీల ఆధారంగా, తెలంగాణ ప్రాంతం సుభిక్షం కోసం నీళ్ళు తరలిస్తున్నామని చెప్పిన కేసీఆర్, కాళేశ్వరం అప్పు తీరిందని చెప్పడం విచిత్రం కాదా..? అని ప్రశ్నించారు. కాలేశ్వరం నుంచి మేడిగడ్డ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ వరకు నింపినానని 200 టిఎంసితో ఎక్కడ నింపాడో చెప్పాలన్నారు. జూన్ 21 నుంచి ఎల్లంపల్లి, కాళేశ్వరం, గోదావరిలో మళ్లీ కలిపి రివర్స్ ఇంజనీరింగ్‌ప్లాన్‌తో కేసీఆర్ నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఈకార్య క్రమంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, మండల అధ్యక్షుడు గట్టు కష్ట, పార్లమెంటు కో కన్వీనర్ యుగంధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకన్న, తౌటి సురేష్, శ్రీనివాస్,ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రదీప్, తిరుపతి, సోషల్ మీడియా కోకన్వీనర్ రాజేశ్వర్‌రెడ్డి, వెంకటస్వామి యాకస్వామి, పాల్గొన్నారు.

నియోజక అభివృద్ధికి 115 కోట్ల నిధులు మంజూరు

నవతెలంగాణ-నరసింహులపేట



డోర్నకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం 115 కోట్ల నిధులు మంజూరు అయినట్లు డోర్నకల్ శాసన సభ్యుడు ధరంసోత్ రెడ్యానాయక్ తెలిపారు.శనివారం మరిపెడ ఆర్ అండ్ బీ విశ్రాంతి గహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లిగుడిపూడి నవీన్‌రావు కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల మొదటి వారంలో సీఎం కేసీఆర్ కలిసి పలు అభివృద్ధి పనులను మంజూరీ కోరగా,వాటి అనుమతుల జీవోలు ఇచ్చారని తెలిపారు. మరిపెడలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి 36 కోట్లు,నియోజక వర్గంలో లింక్ రోడ్ల నిర్మాణానికి 37.25 కోట్లు, ఉలేపల్లి గ్రామంలో ఆకేరు వాగు పై వారధిలి నిర్మాణానికి 15 కోట్లు, గ్రామాల్లోని లిసీసీ రోడ్లలి నిర్మాణానికి 10 కోట్లు, రాంపురం నుండి కొత్తూరు రోడ్డు, కురవి నుండి మోగిలిచర్ల రోడ్డు నిర్మాణానికిలి 14 కోట్లు మొత్తం 115 కోట్లు మంజూరీ అయ్యాయని ఎమ్మెల్యే రెడ్యానాయక్‌య వివరించారు.డోర్నకల్ అభివృద్ధికి సహకరించిన సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలోనే ఈ పనులకు రాష్ట్ర మంత్రి వర్యులు హరీష్ రావు చే శంకుస్థాపనలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి,, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్,నాయకులు రామడగు అచ్యుత రావు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న,ఎండీ ఆయుబ్ పాషా, నారెడ్డి సుదర్శన్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి,గందశిరి కృష్ణ,దుస్సా నర్సయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ పట్టణంలో వివిధ కాలనీల్లో వరద చేరి పేద ప్రజలు బయటికి వెళ్లలేని స్థితిలో ఉండి పనులకు వెళ్లక ఇబ్బందులు పడుతున్నందున ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి కుమారుడు సూర్యచంద్ర ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు శనివారం పట్టణంలోనివరద ప్రభావిత ప్రాంతాలైన 30వ వార్డు గుండ్లకుంట కాలనీ, 16వ వార్డు ఏటి గడ్డ తండా, 20వ వార్డు పత్తిపాక 19వ వార్డులో పలు కాలనీల్లో ఉన్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాం మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దెరవి, యాళ్ల మురళీధర్ రెడ్డి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, జన్ను మహేందర్, కర్పూరపు గోపి,అంబాల శివకుమార్,వెంక ట్రాం, ఎలెందర్, యాకన్న ఉన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL
PRL. DIST. JUDGE
AT KOTHAGUDEM
MATOP No 49 of 2022

Between:
Banoth Bujji & Others ...Claim Petitioners
AND
Lunavath Karunakar & Another ..... Respondents

To,
Lunavath Karunakar S/o: Bhagavnya, Age: Years, Occ: Owner cum Driver of Crime Vehicle, R/o: H.No:4-42, Jagyathanda, Mogilicharla-Post, Kuravi mandal, Mahabubabad Dist.

NOTICE

Whereas the above named Claim petitioner filed the case for compensation, the claim petitioner filed the case due to death in accident dated: On: 13-12-2021 at about 07:30 hours at Corner near primary School, Jagyathanda village, Kuravi Mandal, Mahabubabad Dist. The claim petitioner filed for compensation against the respondents. Respondent No.1. not received any summons from the Hon'ble court, the Hon'ble courted ordered published the publication respondent No.1 appear before the Hon'ble court on or before **29-08-2023** for your appearance or your appointed an advocate in the above case. Hence you are hereby directed to appear before the above said court at **10-30A.M. on: 29-08-2023** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)
B. MADHAVA RAO
A. APARENDRA PRASAD
ADVOCATES
KOTHAGUDEM

ప్రవీణ్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-జనగామ

100 సంవత్సరాల చరిత్ర కలిగిన జనగామ ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్, ప్రముఖ సంఘ సేవకులుబక్క ప్రవీణ్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. సమాజానికి ప్రవీణ్ చేస్తున్న సేవలకు గుర్తించిన హెూలీ స్పిరిట్ క్రిస్టియన్ (హెచ్.ఎస్.సి) యూనివర్సిటీ నాట అఫిలియటెడ్ విత్ (యూఎస్ఏ)కు సంబంధించిన సంస్థ గౌరవ డాక్టరేట్‌ను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ శనివారం హైద్రాబాద్‌లో అఖిల భారత యువజన కార్యక్రమంలో బక్క ప్రవీణ్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. బక్క ప్రవీణ్‌కు గౌరవ డాక్టరేట్ రావడం జనగామ జిల్లా కేంద్రంలోని క్రైస్తవ సమాజం, విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.



నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి
ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తన నివాసంలో శనివారం నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల మాజి కో ఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా, డోర్నకల్ నియోజక వర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే శంకర్ నాయక్


నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని అర్పనపల్లి, రంగాపురం గ్రామాల్లో అనేక ఇండ్లు, అనేక రోడ్లు దెబ్బ తిన్నాయి. కాలనీలలోకి నీరు చేరింది. చెట్లు విరిగిపడ్డాయి, తీగలు తెగి పడ్డాయి. ఒకటా రెండా ఇలా ఎన్నో కష్టాలను మిగిల్చింది ఈ వర్షము. నష్టాన్ని అధికారులతో అంచనా వేస్తు కులిన ఇండ్ల వివరాలు నమోదు చేపిస్తూ వారికి తాత్కాలికంగా నిత్యవసర వస్తువులు,ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల్లో బరోసా నింపుతూ మండలం అర్పనపల్లిలో పర్యటించి వట్టి వాగు బాధితులకు అండగా నిలబడ్డ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌పట్ల నియోజకవర్గ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆపదలో అధుకునే ఇలాంటి నాయకుడు మాకు నిత్యం కావాలంటూ తమ ఆలోచనను వ్యక్తము చేశారు. ఈ కార్యక్రమంలోఎంపిపి వొలం చంద్ర మోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ స్వరూప సోమయ్య, నీలం దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, కముటాం శ్రీను, వీరు నాయక్, జానీ, ఖాదర్, రాజు, భారాస నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోని గోల్ బొడ్డు తండా సర్పంచ్ భర్త బాదావత్ కిషన్ నాయక్ మరియు ఆయన అనుచరులైన బాదావత్ రమేష్, భూక్య నరేష్, బాదావత్ జగన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు చిర్రా సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో నిరసన వ్యక్తం చేసి, నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన ర్యాలీ నిర్వహించారు. మరియు జర్నలిస్టులపై గోల్ బొడ్డు తండా సర్పంచ్ భర్త అనుచరులు దాడి చేయడాన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. అనంతరం మాట్లాడుతూ అన్యాయాలకు పెద్దపీట, కార్పొరేషన్ లోన్లు అన్ని ఒక గ్రామానికే అత్యధికం, సర్వీస్ బ్యాంక్ మార్చడంలో అంతర్యం ఏమిటి.?అనే కథనంపై దీక్ష ప్రభ జర్నలిస్ట్‌పై నాగేశ్వర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు. విధినిర్వహణలో ఉన్న విలేకరి పై పత్రికా స్వేచ్ఛకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడానికి సిగ్గుచేటన్నారు. అధికార పార్టీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందనటానికి ఇది ఒక ఉదాహరణని పేర్కొన్నారు. రాజకీయ జోక్యం లేకుండా నేరస్థులను శిక్షించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టర్లపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చౌడవరపు శ్రీనివాస్, సాయి రెడ్డి, యాకన్న, ఉపేందర్, నాగేశ్వర్, నరేందర్, సాయి, గణేష్, యాకసాయిలు, నిమ్మల నరేష్, భూక్య రమేష్, రాజు, శ్రీనివాసచారి, ప్రజాసంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల బిక్షం, కాసా యాకన్న, కొంపల్లి యాకన్న, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
వ్యకాస జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు

నవతెలంగాణ-బయ్యారం

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నామలపాడు, కొత్తపేట పంచాయతీ పరిధిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను వారు పరిశీలించడం జరిగింది. రైతులు వేసిన పంటలు వర్షపానికి పూర్తిగా దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన మిర్చి నారు, మొక్కజొన్న, వర్షానికి కొట్టకుపోయిందని, తక్షణమే సంబంధిత అధికారులు సర్వే చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద దేవదానం, పప్పుల వెంకటయ్య, కడారి విజయ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించిన ఎంపీ కవిత

నవ తెలంగాణ-బయ్యారం



మండలంలోని నామాల పడు గ్రామ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రైతు బాలకృష్ణ మూడెకరాల భూమి పంట పొలం కొట్టకపోయిన స్థలాన్ని శనివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాళోత్ కవిత సందర్శించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున అందిచాల్సిన సహాయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్, భూతం వెంకన్న, చల్ల సురేష్, గట్టు శీను, బాలరాజు, గట్టు రమేష్, బోడ సాయి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు మీడియా ఇంచార్జిగా మండలి శ్రీకాంత్

నవతెలంగాణ-నెల్లికుదురు



జాతీయ మాల మహానాడు మండల మీడియా ఇంచర్జ్‌గా మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన మండలి శ్రీకాంత్‌ను నియమించినట్లు జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ తెలిపారు.శనివారం మండలకేంద్రంలో ఆయనకు నియామక పత్రాన్ని రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతంలతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం గత కొంత కాలంగా శ్రీకాంత్ చురుకుగా పని చేస్తున్నందుకు ఆయనను గుర్తించి ఇంకా సంగం అన్ని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు నియమించినట్లు ఆయన తెలిపారు. మండల మీడియా ఇన్చార్జి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నియమించినందుకు కృతజ్ఞతలు అని అన్నారు దీంతో నా బాధ్యత ఇంకా మరింత పెరిగిందని నేను నాపై సంఘ నాయకులు ఆదేశాల మేరకు ప్రతి సమస్యను అన్ని గ్రామాల నాయకుల వద్దకు తీసుకెళ్లి తెలిపే బాధ్యత తీసుకుంటానని అన్నారు తెలిపారు నా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పొలిట్ బ్యూరో చైర్మన్‌అశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం రమేష్, మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,మండల ప్రధానకార్యదర్శి మద్దెల రమేష్ ,రావిరాల గ్రామ అధ్యక్షులు అరే ఐల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లు పంపిణీ

నవతెలంగాణ-దామెర

మండలంలోని కోగిలవాయి గ్రామంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. ఇటీవల ఐదు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో వర్షాలకు దెబ్బతిని కురుస్తున్న ఇండ్లు, గుడిసె వాసులకు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు శనివారం గ్రామాన్ని సందర్శించి టార్పాలిన్ కవర్లను వృద్ధులకు నిరుపేద కూలీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సొసైటీచైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి ,రాష్ట్ర మేనేజింగ్ సభ్యుడు ఇవి శ్రీనివాసులు, పుల్లూరు వేణుగోపాల్ ,హరి ప్రసాద్, జంగిరి నాగరాజు ,రాజేందర్, మహేందర్, రవి పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామ ప్రజలు పరిశుభ్రమైన వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని సద్వినియోగించుకోవాలని సర్పంచి సిద్దన రమేష్ కోరారు. శనివారం మండల పరిధిలోని అమీనాబాద్‌లో బాలవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి జెడ్పీటీసీ పత్తినాయక్, ఎస్సై తోట మహేందర్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, బాలవికాస వాటర్ ప్రోగ్రాం సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప్ రెడ్డి,బాల వికాస కోఆర్డినేటర్ అలకుంట సంపత్, ఉప సర్పంచ్ లింగ స్వామి, సిద్దేన మల్లేశం,బండి బాలరాజు, బండి హరీష్, వార్డ్ సభ్యులు స్వరూప లింగమూర్తి,వంశీ కష్ణ,రేవతి దామోదర్,చీర అశోక్,లలిత శంకర్,హైమ సుధాకర్,రాణిసారయ్య,కో-ఆప్షన్ సభ్యులు దయ్యాల సాంబయ్య,సౌరబ్ సదయ్య, సౌరబ్ రమేష్,బుర్రి మోహన్,మేడి సతీశ్,అమ్మ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



రాజన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వృత్తి సంఘాల రాష్ట్ర మాజీ కన్వీనర్ కే.వెంకటయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదల్లో కొట్టుకపోయి మృతి చెందిన గట్టురాజన్న కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహకారం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర మాజీ కన్వీనర్, టీకేజీకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే.వెంకటయ్య, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొడుగు వెంకట్ అధ్యక్షతన రాంనగర్‌లో శనివారం జరిగిన చేతివృత్తి దారుల సమన్వయ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని గోకుల్ నగర్ కు చెందిన గట్టు రాజన్న గౌడ్ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరంలోని వరద ఉధృతి పెరగడం వల్ల గోపాలపురంలోని తన సోదరుడి ఇంటిముందు నిల్చున్న రాజన్న నీటి ఉధృతితో వరద ప్రవాహంలో గురువారం సాయంత్రం కొట్టుకుపోగా శుక్రవారం గోపాలపురం చెరువులో మృతదేహం లభ్యమైందన్నారు. కురిసిన వర్షాల మూలంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ అంచనాల ప్రకారం ఇప్పటికే 18 మంది మృత్యువాత పడ్డారని మరో 10 మంది గల్లంతయ్యారని మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు నష్టపరిహారంతోపాటు డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

జీడబ్ల్యుఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా గొడిశాల రవీందర్

నవతెలంగాణ-హన్మకొండ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్‌గా గొడిశాల రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రవీందర్ వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. గ్రూప్-1 ఆఫీసర్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా నియమించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. 2007 బ్యాచ్‌కి చెందిన రవీందర్ మొదటిసారి గూడూరులో రిపోర్టు చేసి ఫౌండేషన్ ట్రైనింగ్ అనంతరం దుగ్గొండి మండల ఎంపీడీవోగా 2013 వరకు విధులు నిర్వర్తించి జఫర్‌గడ్ ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. అక్కడ 2018 వరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించి అనంతరం డిప్యూటేషన్‌పై పురపాలకశాఖలో చేరి 2018లో నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పాటైన వర్ధన్నపేట మున్సిపాలిటీకి కమిషనర్‌గా నియమితులయ్యారు. సుమారు ఐదేళ్ల వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన రవీందర్ ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిష నర్‌గా బదిలీ అయ్యారు. సోమవారం కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తానని ఆయన తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మడిపల్లికి చెందిన చిలువేరు రమేష్‌ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్‌యాదవ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఇంచార్జి వెన్నపు రెడ్డి రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకుమండల అధ్యక్షుడిగా చిలువేరు రమేష్, ఉపాధ్యక్షుడు బొక్క రవిందర్, ప్రధాన కార్యదర్శి గోదెర శ్యాంలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్‌యాదవ్ తెలిపారు.

మహోన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇస్లాం ధర్మం సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,కుల మతసామరస్యాల కోసం ఇమామ్ హుసేన్ ఆయన అనుచరులు చేసిన మహోన్నత త్యాగాలనుస్మరించుకుంటూ వారి త్యాగాలకు ప్రతీకగా, ఇమామ్ హుసేన్పీరీల పండుగ నిర్వహిస్తారు. శనివారం లష్కర్ బజార్‌లోని అషుర్‌ఖానలో ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న పీరీల పండుగ వేడుకలలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా లోపంతో చెక్ డ్యాం నిర్మాణం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని దేవిలాల్ తండాలో 2019 సంవత్సరంలో బొంది వాగుపై చెక్ డాం నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిర్మాణ పనులు నాసిరకంగా వున్నాయని, పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్ కు ఆహ్వానించకుండా హైదరాబాద్ చెందిన కావేరి లిమిటెడ్ వారు ఐదు కోట్ల పైచిలుకు టెండర్లు దక్కించుకున్నారన్నారు. కానీ ఆ పనులు నాసిరకంగా ఉండడం వలన గత మూడు రోజుల కురిసిన వర్షానికి కట్ట తెగిపోవడం సుమారు 45 ఎకరాల వరి పంట నష్టపోవడం రైతులను ఈ ప్రభుత్వం కనీసం ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసి పంట నష్ట పరిహాన్ని అంచనా వేయడానికి కూడా ఈ ప్రభుత్వానికి చదవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు నాలుగు ఐదు నెలల్లో వున్నాయని, రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడంతోనే నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుండి పనిచేస్తుందన్నారు. ఈ మండలంలో వందల ఎకరాల్లో రైతు నష్ట పోయారన్నారు. ప్రభుత్వం రావడంతోనే ప్రతి రైతులకు నష్టపరిహారంతో పాటు, సబ్సిడీపై రైతులకు విత్తనాలు, ఎరువులు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ కషి చేస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గూగుల్, యాకోబు నాయక్, భూక్య బాలు, సుధాకర్, చందులాల్, వీరన్న, రమేష్, కిషన్, రైతులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి

నవతెలంగాణ-శాయంపేట

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఆగస్టు రెండో వారంలో జరగబో యే మాదిగల విశ్వరూప మహాసభను మాదిగ, ఉపకులాల విద్యార్థులు లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చుతిరుపతి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల ఇంఛార్జి జిల్లేల మురళి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే చట్టబద్దత కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న, ఇంకా వర్గీకరణ పై కాలయాపన చేస్తూ మాదిగ జాతిని మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపి పార్టీకి మాదిగలు రాజకీయంగా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

ఇప్పటికైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెంబర్తి భరత్ చంద్ర, గోవింద్ పాణి, గోవింద్ ప్రేమ్ కుమార్, అజయ్, కళ్యాణ్, జగన్ పాల్గొన్నారు.

బీజేపీ మతవిద్వేషాలే మణిపూర్ మారణహోమానికి కారణం





నవతెలంగాణ-మట్టెవాడ

మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపు ముమ్మాటికీ బిజెపి మతతత్వ విధానాల వల్ల జరిగిందని దోషులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమా ర్ అన్నారు. శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌జంక్షన్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్ట రూ. అనంతరం ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన అత్యాచారాలపై అదేవిధంగా మణిపూర్ లో గిరిజన మహిళలపై జరిగిన ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించడం మహిళల తండ్రి అడ్డుకోగా తండ్రి తల నరికి మహిళలను సామూహిక అత్యాచారం చేయడ జరిగింది కావున దుండగులను అరెస్టు చేసి వెంటనే నిందితులను కఠినంగా శిక్ష విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్ను పాలిస్తున్న బిజెపి ప్రభుత్వ సీఎంని పదవి నుండి తొలగించాలని ఈ సంఘటనపై నరేంద్ర మోడీ జరిగి ఎనభై ఐదు రోజులు కావస్తున్న ఎలాంటి చర్య తీసుకోకపోగా దుండగులను రక్షిస్తున్నట్టు ఇలాంటి వాటిని ప్రోత్సహించినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని బిజెపి ప్రభుత్వం మహిళలకు చిన్న చూపు చూస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం మహిళను చూడకుండా కులాల మధ్యన చిచ్చు పెడుతూ దేశాన్ని అల్లకల్లోలను సష్టిస్తున్న ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ప్రజాలను కోరారు. జరిగిన ఘటనకు నరేంద్ర మోడీ క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉసిల్ల కుమార్, నాయకులు అనిల్ బిక్షపతి శివ సంపత్ మేఘమాల యాకలక్ష్మి విజయ జ్యోతి పాల్గొన్నారు.

గిరిజన తెగపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాలి

శాయంపేట : మణిపూర్ రాష్ట్రంలో కుకి తెగలపై జరుగుతున్నటువంటి దాడులను, అకత్యాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, సీఎంను భర్తరఫ్ చేయాలనే డిమాండ్ చేస్తూ శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై అనేక హత్యలు, హత్యాచారాలు, దాడులు జరుగుచున్నాయని, ఇటువంటి దాడులకు పాల్పడుతున్న దుండగులను వెంటనే ఉరితీయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై హత్యలు, అత్యాచారాలు రోజు రోజు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. దేశం కోసం బార్డర్లో పనిచేసిన జవాను భార్యను, అతని కళ్ళ ఎదుటనే నగ్నంగా ఊరేగించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు.

దళితులపై దాడులు జరిగినప్పటికీ మణిపూర్ సీఎం నోరు మెదపక పోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. మణిపూర్ సీఎంను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోట్ల కుమార్, నాయకులు బండారి వంశీ, దైనంపల్లి సందీప్, రాజు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : మణిపూర్ రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ప్రోద్భలం వల్లే ఆదివాసి మహిళలనగ్న ఊరేగింపు జరిగిందని ఇది ప్రపంచ దేశాల ముందు భారత్ తలదించుకునేలా చేసిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ విమర్శించారు. శనివారం హనుమకొండ రాంనగర్ కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో మణిపూర్ ఘటనకు నిరసనగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంద సంపత్ మాట్లాడుతూ మనువాద సిద్ధాంతంతో భారతదేశంలో విద్వేషాలు ఉధక్తతలు రెచ్చగొట్టడం ద్వారా బీజేపీ రాజకీయపబ్బం గడుపుతుందన్నారు బిజెపి సర్కార్ వల్ల మానవ మారణ హెూమం సష్టించబడుతుందన్నారు మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలని నగ్నంగా ఊరేగించడం మనువాద సంస్కతికి నిదర్శనమని చెప్పారు మహిళల పట్ల అక్కడి బిజెపి ప్రభుత్వ దుష్ట చర్యకు ఇది నిదర్శనమన్నారు తక్షణమే మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వప్రధాని నరేంద్ర మోడీ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన అందరూ రాబోవు కాలంలో రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్య హక్కులకు సమసమాజ స్థాపనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ఉపాధ్యక్షులు కనకం కావ్య శ్రీదూడపాక రాజేందర్ హర్షం రామ్ కిరెనుకూంట్ల చందర్ గద్దల బద్రిబొట్ల సారంగం బండారి బాబుప్రజా సంఘాల జిల్లా నాయకులు పోరికఈశ్వర్ సింగ్ అధ్యక్షులు.చుంచు రాజేందర్(దళిత బహుజన ఫ్రంట్) రాష్ట్ర కార్యదర్శి వి వీరన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి. కే లింగయ్య వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి.యష బోయిన సాంబయ్య సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల కుమారస్వామి రజక సంఘం జిల్లా కార్యదర్శి. జంపాల రమేష్ క్ష వరావత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శినోముల కిషోర్, దోగ్గెల తిరుపతి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి. ప్రొఫెసర్ సాంబయ్య గారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమారస్వామి చెడ రమేష్. ఐద్వ జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ నాయకులు రమస్వాతిఅలకుంట యాకయ్య సిఐటియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూతలో ప్రభుత్వం నిర్లక్ష్యం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరద భీభత్సంతో ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలను, వ్యాపారస్తులను ఎంతనష్టం జరిగిందో అధికారులచే అంచనా వేసి వారికి నష్ట పరిహారం చెల్లించాలని హనుమకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తమ అనుచరులు నాలలు, చెరువులు, ఎఫ్‌టిఎల్ భూములపై అక్రమంగా కట్టడాలు, భూకబ్జాలు చేయడంవల్లనే నేడు ఈ దుస్థితికి కారణమన్నారు. భూకబ్జాలు చేసిన వారిపై, అక్రమంగా కట్టడాలు నిర్మించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోక పోవడంతో దీనిలో మీకు భాగం ఉందని అర్థమవుతుందని ఆరోపించారు. భారీ వర్షాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ మూడు రోజులు ముందుగానే ముందస్తుగా హెచ్చరించినా ఎమ్మెల్యేలు, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈరోజు నగర ప్రజలకు ఈ దుస్థితి పట్టింది. ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అవగాహన రాహిత్యమే నేడు ఈ పరిస్థితికి ప్రధాన కారణమన్నారు. కేంద్రం నుండి ఏడాదికి రూ.300 కోట్లు నిధులు వస్తాయి. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించి వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నా సీఎం కేసీఆర్ మాటలు నీటి మూటలుగానే ఉన్నాయిని ఎద్దేవా చేశారు.కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపి వాళ్లకు జరిగిన నష్టానికి అధికారులచే అంచనా వేయించి నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో ఆదివారం సాయంత్రం వరకు పరిహారం చెల్లించక పోతే ఎమ్మెల్యేల ఇంటి ముందు చావు డప్పు మోగించి జీడబ్ల్యుఎంసీని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, నేషనల్ ఎస్సీ డిపార్టుమెంటు కో-ఆర్డినేటర్‌డాక్టర్ పి.అనిల్‌కుమార్, చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కూర వెంకటపల్లె రాహుల్ రెడ్డి, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన







నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం వరకు 24 రోజులు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవ డం లేదని ఉరి తాళ్లతో ఉరివేసుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు వినూత్నంగా రోజుకో విధంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. వీరికి సంఘీభావంగా బోట్లనరేష్, దయాకర్ నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. నిత్యం గ్రామ ప్రజలకు కష్టసుఖాల్లో అందుబాటులో ఉండి ప్రజాసేవకే పనిచేసే గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభి స్తుందని మండల, గ్రామపంచాయితీ కార్మికుల అధ్యక్షుడు ఎండి.యాకుబ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్మికులు గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, పడాల రాజు, జట్టి రాజేందర్, ఉప్పల రామచంద్రయ్య పి శ్యాంసుందర్, సాల్మన్,రవి, స్వప్న, కరుణ, రమ తదితరులు పాల్గొన్నారు.


సంగెం : మండల కేంద్రంలో 24వ రోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయితీ కార్మికులు ఉరితాళ్లతో ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. మా డిమాండ్లను ముఖ్యమంత్రి పరిగణలోకి తీసుకొని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మాకు ఉరితాళ్లే గతి అని కార్మికులు అన్నారు. జేఏసీ నాయకులతో త్వరగా చర్చలు జరిపించి సమ్మెను విరమింపచేసేటట్టు చూడవలసిందిగా కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి అధ్యక్షులు పోశాల రమేష్, కార్యదర్శి జాతర సుమన్, ఉపాధ్యక్షులు వల్లేం సుధన్ రెడ్డి, జాటోతు నరేందర్, దశరథం, చలపతి, రమేష్, బిక్షపతి,సాయిలు,బోనాల రాజు పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది రాష్ట్ర జేఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 24 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొని మాకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను కార్మిక వర్గమంతా విజయవంతం చేయాలని మన సమస్యల కోసం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ ఉప అధ్యక్షుడు సాయిలు చిలకలపల్లి వీరస్వామి కారోబర్ శ్రీనివాస్ పాషా గజ్జల శివరాజు, గుగులోతు రవి కిషోర్ రాజు రవి సతీష్ రథకష్ణ మధరు మోహన్ భాస్కర్ బర్ల రాజు యాకయ్య హైమా యాగలక్ష్మి స్వరూప ఉపేంద్ర లక్ష్మి సుజాత రాధిక కళ సబిత లచ్చమ్మ సూరమ్మ రామ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాలం సేవచేసే అవకాశం కల్పించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో దురదృష్టవశాత్తు టిఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డిపై ఆత్మరక్షణ కొరకు దాడికి పాల్పడిన సంఘటనలో దళితుడైన నన్ను మన్నించి ఎంపీపీగా పూర్తికాలం ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని ఎంపీపీ బాదావత్ విజేందర్ రోధించారు. మండల కేంద్రం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుకోకుండా క్షణికావేశంతో జరిగిన ఘటనని ఇందులో రాజకీయ ప్రమేయమే లేదన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఎంపీపీగా అవకాశం కల్పించారని ఇకనుండి చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తానని సస్పెన్షన్ ఎత్తివేసి, అవిశ్వాసానికి లేకుండా ఎంపీపీ పూర్తి కాలాన్ని సజావుగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు ఎంపీపీగా విధులలో పదవి పట్ల బాధ్యతతో మండల అభివద్ధికై నా వంతు పాత్రను పోషిస్తూ పనిచేశానని, మండల అభివద్ధి కొరకు సహకరించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మండలపార్టీ నాయకులకు, పాక్స్ చైర్మన్ లకు, ఎంపీటీసీలకు, సర్పంచులకు, వార్డు మెంబర్లకు, సహకార డైరెక్టర్లకు, ఎస్ఎంసి చైర్మన్ లకు, పార్టీ కార్యకర్తలకు మరియు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం పుణ్యాన నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయ వృత్తి నుండి ఎంపీటీసీగా ఎన్నికై,ఎంపీపీ స్థాయికి ఎదిగిన నాకు మద్దతుగా అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న ప్రతి గిరిజన, బహుజన , దళిత సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలి

సీపీఎం నాయకులు మంద సంపత్

నవతెలంగాణ-హన్మకొండ



గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం 31వ డివిజన్ జ్యోతిరావు పూలేనగర్‌లో వరదల వల్ల ఆశ్రయం కోల్పోయిన వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వరద బీభత్సం కారణంగా నగరం అతలాకుతలమైందని తెలిపారు. పేదల కాలనీలతో పాటు, ధనికుల నివాసాలు పెద్దఎత్తున వర్షపునీటిలో మునిగిపోయాయని పేర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేరడంతో నిత్యావసర సరుకులు, విలువైన సామాగ్రి కోల్పోయారని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించాలని అలాగే ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పలు కాలనీలలో తీవ్రమైన ఆర్థిక నష్టం ఏర్పడిందని పేర్కొన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, చెరువు కట్టలు మరమ్మతులు చేయాలని కోరారు. నగరంలో పలు కాలనీలో కాలువలు, నాలాలు ఆక్రమించి నిర్మించిన వాటిని తొలగించాలని, భవిష్యత్తులో వరద నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్‌ఎఫ్

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

నవతెలంగాణ-ఐనవోలు



రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండలం లింగమోరిగూడెంకు చెందిన పేసరు రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేం దుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారుకి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అరూరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారపల్లి వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అలంకార్ జంక్షన్‌లో ఉద్రిక్తత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



భద్రకాళిచెరువు తెగిపోవడంతో హనుమకొండ చౌరస్తా అలంకార్ జంక్షన్లో ప్రజలు భయభ్రాంతులకు గురైనారు ట్రాఫిక్ పోలీసువారు డ్రైవేషన్ చేయడంతో ట్రాఫిక్ సమస్యలు చాలా ఎదురయ్యాయి. ములుగు రోడ్డు నుండి కేయూ కు దారి మళ్లించడం జరుగుతుంది హనుమకొండ చౌరస్తా నుండి ములుగు రోడ్డు వరకు ఎప్పుడూ నిత్యం ట్రాఫిక్తో ఉండేరోడ్డుకాలిగా వుంది ట్రాఫిక్ సమస్య చాలా ఎదురైంది. ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. భద్రకాళి చెరువు తెగడంతో పోతనగర్ నుండి మళ్లీ కాపువాడ అలంకార్ జంక్షన్, కాకతీయ కాలనీ, పెద్దమ్మ గడ్డ ప్రాంతం అంతా మునిగే అవకాశం ఉండడంతో ఆ ప్రాంత ప్రజలందరూ భయాందోళనలకు గురై కొంతమంది ఇల్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. ప్రజాప్రతి నిధులు అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీధి దీపాల ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో వీధి దీపాలు ప్రతీ రోజు సాయంత్రం 6 గంటలకు ఆన్, ఉదయం 6 గంటలకు ఆఫ్ అయ్యేవిధంగా ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ సిస్టం సిసిఎంఎస్‌ను శనివారం స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లకు చేరిన నిర్వాసితులు



నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని పెద్దచెరువు ఉప్పొంగి వరద నీరు సమీప దళితకాలనీ ఇండ్లలోకి వెళ్లడంతో స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య 72 మంది నిరాశ్రయులను ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పునరావాసం కల్పించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శనివారం పునరావసంలో ఉన్న నిరాశ్రయులు తమ ఇండ్లలోకి వెళ్లిపోయారు. తమ ఇండ్లలో ఉన్న బియ్యము, పప్పులు, నిత్యవసర వస్తువులతో పాటు పండిం చిన పత్తి, ధాన్యము తడిసిముద్ద కాగా, ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి ఖరాబు కావడంతో ఘొల్లుమన్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులను ఆరబెట్టుకున్నారు. మైలారం గ్రామంలోని దళిత కాలనీని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సందర్శించి స్థానిక సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ తో కలసి ఇంటింటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. మరల వర్షం పడితే స్థానిక సర్పంచుకు సమాచారం అందిస్తే తమకు సమాచారం చేరవేస్తారని, కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరద నీరు కాలనీలోకి వస్తే గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల, శాయంపేట రైతు వేదికను పునరావాస కేంద్రంగా వినియోగించుకోవాలని సర్పంచ్ కు తెలియజేశారు.

బాధితులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ నగరంలో కురిసిన భారీ వర్షాలతో పలు కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరురావడంతో నిత్యవసర సరుకులు తడిచి శనివారం సాయంత్రం వరకు ఆహారం ఇంకా తయారు చేసు కొలేని పోచమ్మకుంట, నమ్మయ్యనగర్, రాజాజీ నగర్, విద్యానగర్, నయీంనగర్ కాలనీలలో పరిస్థితి ఉందని ఇంటిం టికి తిరిగి టిడిపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి యం. డి. రహీమ్ ఆ ధ్వర్యంలో టిడిపి వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ తో కలిసి వారిని పరామర్శించి వారికి పులిహోర ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో బర్ల యాకూబ్, పార్లమెంట్ కోశాధికారి కాగితాల జయశంకర్, పార్లమెంట్ కార్యదర్శి. మాదగాని మనోహర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొంగర ప్రభాకర్, డివిజ న్ నాయకులు అనిశెట్టి సతీష్, కలువాల మహేందర్ లు తదితరులు ఉన్నారు.

వరద ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా జడ్జి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండలంలోని పూసుకుపెల్లి గ్రామాన్ని శనివారం జిల్లా జడ్జి నారాయణబాబు సందర్శించి ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. వరద పరిస్థితి గ్రామస్తులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్ తహసీల్దార్ మాధవీ, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఉపాధి హామీ ఏపీవో రమేష్, పంచాయతీ, ఎంపీవో ప్రసాద్ ఐకెపి, ఏపీ రవి, సీఐ కిరణ్, ఎస్ఐ లక్ష్మణరావు,స్థానిక సర్పంచ్ వసంత పలువురు పాల్గొన్నారు.

గణపురం ఎస్ఐగా సాంబమూర్తి



నవతెలంగాణ-గణపురం

గణపురం పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా మచ్చ సాంబమూర్తి శనివారం బాధ్యతలు చేపట్టారు. కొమరంభీం, ఆసిఫాబాద్ జిల్లా నుండి గణపురం బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై అభినవ్ కాటారం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా సాంబమూర్తిని గణపురం ఎస్సైగా నియమించారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో గణపురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు స్నేహపూర్వకంగా ఉండాలని ఏసమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

కాళేశ్వరం గోదావరి నదిని సందర్శించినస్పెషలాఫీసర్ ఐఏఎస్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్రతో పాటు తెలంగాణ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పూసుకుపల్లి, కాలేశ్వరం పలు గ్రామాలకు నీళ్లు రావడంతో శనివారం జిల్లా స్పెషల్ అధికారి గౌతమ్ ఐఏఎస్ గోదావరిని సందర్శించి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అంతర్‌రాష్ట్ర బ్రిడ్జిని పూసుకుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఆయన వెంట మండల స్పెషల్ అధికారి రఘురాం తహసీల్దార్ మాధవీ, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్ ఐకెపి ఎపిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

శ్రీపతిబాపు సర్పంచ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం సర్పంచ్ శ్రీపతిబాపు స్వీయ పర్యవేక్షణలో కొచ్చేరు కట్ట నుండి చాగర్ల రవీందర్ వాడ వరకు డ్రైనేజీ పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండటంతో కాంట్రాక్ట్ లేబర్‌తో డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నట్లు సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో అకాల వర్షాలు, వరదలతో చెత్త వ్యర్థాలతో డ్రైనేజీలు నిండిపోవడంతో గ్రామంలోని మురికినీరు బయటికి పోవడానికి సమస్యగా మారడంతో పనులు ప్రారంభించామన్నారు. గ్రామంలోని పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నదే మాసంకల్పమని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత కావాలన్నారు. వ్యాధులు రాకుండా కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిల్వలు అరికట్టాలని, ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్



నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం సిఐ రంజిత్ రావు, ఎస్సై అభినవ్‌ల ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటోలో నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడడంతో పాటు, డీజేలు పెట్టుకోవడం మద్యం సేవించి ఆటోలు నడుపుతూ లాంటివి చేయరాదన్నారు. ఆటోలకు ఆర్‌సీ ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తోపాటు రికార్డులు తప్పనిసరిగా ఆటోలో ఉండాలన్నారు. అలా లేనిపక్షంలో ఆటోలను సీజ్ చేస్తామన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించరాదని, వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనం ఆపడం చేయరాదని సూచించారు. డ్రైవర్లు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల వాగుపై బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ సభ్యుడు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. టేకుమట్ల రాఘవరెడ్డిపేట కూలిన బ్రిడ్జిని, వర్షాలతో దెబ్బతిన్న పంటలను శనివారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు కాంట్రాక్టు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే బ్రిడ్జి కూలిపోవడం జరిగిందన్నారు. బ్రిడ్జి కూలడంతో వాగు అవతలి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించి రాకపోకలు పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద ఉధృతికి రైతుల పంట పొలాల్లో భారీగా ఇసుకమేటలు వేశాయన్నారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.రెండు లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. జీఎస్సార్ వెంట చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వైనాల రవీందర్, మోతె రాజమౌళి, అల్లం ఓదెలు, పెరుమాళ్ళ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడి సెల్‌ఫోన్‌ను అప్పగించిన టాటా మ్యాజిక్ డ్రైవర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా నుండి ములుగు వెళుతున్న క్రమంలో ప్రయాణికుడు మరిచిపోయిన రూ.20 వేల విలువైన సెల్‌ఫోన్ తిరిగి డ్రైవర్‌కు అప్పగించిన సంఘటన శనివారం జరిగింది. డ్రైవర్ రఘు కథనం ప్రకారం ఉదయం పస్రా నుండి ములుగు వెళుతున్న క్రమంలో ప్రయాణికుడు సెల్‌ఫోన్ మర్చిపోగా సాయంత్రం ప్రయాణికుడు ఫోన్ చేసి తనకు సంబంధించిన వ్యక్తి దిడ్డి మోహన్ రావుకు సెల్‌ఫోన్ అప్పగించాలని సూచించడంతో డ్రైవర్ మోహన్‌రావుకు అప్పగించడం జరిగింది. బాధ్యతగా ప్రయాణికుల ఫోన్‌ను తిరిగి అప్పగించిన డ్రైవర్‌ను స్థానికులు అభినందించారు. ఈకార్యక్రమంలో డ్రైవర్లు శానంభద్రయ్య సాధ నీమన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా జవహర్ లాల్

నవతెలంగాణ-ములుగు

భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన భూక్య జవహర్‌లాల్ ఎంపికయ్యారు. ఈమేరకు శనివారం పార్టీ నుంచి నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. ఈసందర్భంగా జవహర్‌లాల్ మాట్లాడారు. వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను ఎంపిక చేయడంలో సహకరించిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ నాయకుడు గరికపాటి మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ములుగు జిల్లా అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని, నిరుపేదల సంక్షేమం కోసం బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలందరికీ చేరవేసేలా కార్యకర్తలను చైతన్యం చేస్తానన్నారు. తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

వాగులు, చెరువుల వద్దకు రావద్దు

ఎస్పి పుల్లా కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆనందం కోసం నిండు కుండలా ఉన్న చెరువులు, ఉధృతంగా ప్రవహించే వాగుల వద్దకు వెళ్లద్దని, ఆనందాలు, విషాదమయ్యే అవకాశాలు ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ అన్నారు. శనివారం భారీ వర్షాలతో గండిపడ్డ, చిన్న కోడెపాక, దమ్మన్నపేట చెరువులను ఎస్పి పరిశీలించారు. అనంతరం ఘనపూర్ చెరువు చేరుకున్న మత్తడి, చెరువు కట్టపై పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మత్తడి, ప్రవాహాల వద్దకు సందర్శకులను అనుమతించవద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దన్నారు. వరదలు, వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా



ఉండాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పి వెంట భూపాలపల్లి డిఎస్పీ ఎ. రా ములు, మొగుల్లపల్లి ఎస్సై శ్రీధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గుతున్న గోదావరి.. ముమ్మరంగా ఎస్పీల సేవలు



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల్లో నుండి ఉపనదులు ఉప్పొంగి గోదావరిలో కలవడంతో గత నాలుగు రోజులుగా గోదావరి పెరిగి మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద రెండు ప్రమాద హెచ్చరికలు దాటింది. కాగా శనివారం ఉదయం 16.500 మీటర్ల ఎత్తులో ప్రవహించిన గోదావరి సాయంత్రం ఏడు గంటల సమయానికి 16. 540 మీటర్లకు చేరుకొని ప్రవహిస్తుంది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఎగువ ప్రాంతాల నుండి వరదల ప్రభావం కూడా తగ్గింది. దీంతో గోదావరిలో వరద ఎక్కువగా లేనందున గోదావరి తగ్గు ముఖం పట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు గోదావరి వరదలు, వాగులు తగు ముఖం పడుతుండగా ఊపిరి పీల్చుకుంటున్నారు.

జిల్లా ఎస్పీ సేవలు ముమ్మరం

వరదలు ప్రభావం ఎక్కువైనప్పటినుండి జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం, ఏఎస్పి సంకీర్తలతోపాటు సిఐ, ఎస్ఐలు సిబ్బందితో కలిసి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ వారికి అనేక సేవలు అందిస్తున్నారు. ఇంకా వరద ప్రవాహం ఉన్నందున ప్రజలు బయటికి రావద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆపత్కాలంలో అండగా నిలుద్దాం... దాతల సహకారం మరువలేనిది

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

వరద బీభత్సంతో అతలాకుతలమై దిక్కుతోచని స్థితిలో బిక్కు బిక్కుమంటూ ఉన్నవారికి ఆపత్కాలంలో అండగా నిలుద్దామని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పిలుపునిచ్చారు. ఊహించని రీతిలో రాత్రికిరాత్రే వరద ప్రవాహం గ్రామం మొత్తాన్ని కకావికలం చేసింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో వరద ముంపుతో భారీ ఆస్తి నష్టంతో పాటు, ప్రాణ నష్టం జరిగి గ్రామం మొత్తం ఆగమ్యగోచరంగా మారింది. శనివారం మోరంచపల్లికి వెళ్ళిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా కొంత దాతల సహకారంతో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద ముంపుతో సర్వం కోల్పోయిన 300 బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించి ఆసరాగా నిలిచారు, అధైర్య పడకూడదని, ఇలాంటి సందర్భంలోనే మనోధైర్యంతో ఉండాలని ఓద్దార్చారు. అవద సమయంలో దాతలు ముందుకు రావడం శు



భదాయకమని, దాతల సహకారం మరువలేనిదని తస్లీమా అన్నారు. తస్లీమా వెంట గ్రామ సర్పంచ్ వెంకన్న, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, దాతలు, తదితరులు ఉన్నారు.

పూర్తయిన 163 జాతీయ రహదారి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామం గుండ్ల వాగు వంతెన సమీపంలో ఇటీవల వరదలకు దెబ్బతిన్న 163వ జాతీయ రహదారిని సోమవారం సాయంత్రానికి పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేసినట్లు డిఈ బి.కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో కుమారస్వామి మాట్లాడుతూ గత రెండు రోజులుగా ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్న క్రమంలో నేడు పూర్తయినట్లు కొన్ని ఇసుక లారీలను కూడా దాటించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాత్కాలిక పద్ధతిలో మరమ్మతులు చేపట్టడం జరిగిందని, తరువాత సమయానుకూలంగా శాశ్వత మరమ్మతులు చేపడతామన్నారు. స్థానిక ఎస్సై పోలీసు బలగాలతో వాహనాలను నియంత్రిస్తూ మరమ్మత్తులు పూర్తయ్యే వరకు సహకరించారని కుమారస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ మదన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

సందడి చేసిన పీరీలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మదీదేవపూర్ మండలంలో మహాదేవ్‌పూర్, సూరారం. అన్నారం, కాళేశ్వరం గ్రామాల్లో శనివారం ముస్లింలు మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అన్ని పీరీలను హిందువులు, ముస్లింలు చిన్న,పెద్ద అందరూ కలిసి ఊరేగించారు. దూల పాటలు పాడుతూ ఇంటింటికి, వాడవాడలు తిరిగారు. ఈపీరీలను పిల్లలు చాలా ఆసక్తిగా చూసి ఆనందించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈపీర్ల పండుగకు ఉన్న చరిత్రను వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: మత సామర్థ్యానికి ప్రతీక మొహర్రమని ముస్లింలు సోదరులు అన్నారు. పీరీల ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో పీరీల ఉత్సవాలను హిందు, ముస్లిం సోదరులు అంగరంగావైభంగా ఊరేగించారు. సందర్శకులు మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు.

మంగపేట: మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేస్తూ మండల ముస్లం సోదరులు శనివారం మొహర్రం పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జామే మజీద్ వద్ద ఉన్న పెద్ద చావిడి బస్టాండ్‌సెంటర్ లోని చిన్న చావిడి నుండి పీరీలను తీసి ముస్లిం హిందూ సోదరులు 'అస్సోయ్ దూల హారతి కాల్ల గజ్జల గమ్మతి' అంటూ నృత్యాలు చేశారు. మండలంలోని కమలాపురం, చెరుపల్లి గ్రామాల నుండి సైతం ముస్లీం, హిందూ సోదరులు పీరీలను మండల కేంద్రానికి తీసుకొచ్చి నృత్యాలు చేశారు. ఈసందర్భంగా మండలంలోని ప్రజలు తల్లి పీరి, చంద్రవంక, బగ్గలాలమ్ వంటి పీరీలకు ముడుపులు చెల్లించి తమ భక్తిని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో ముజావర్ పుల్లా, ముజావర్నీ మొరియం, ఎండి.గౌస్, అఫ్రోజ్, అజ్మీర్, ఎస్కే.బురాన్, ముస్తాఫా, ముజీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఎస్‌టీయూ జిల్లా శాఖ డిమాండ్



నవతెలంగాణ-ములుగు

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్‌టీయూ ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్, శిరుప సతీష్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ కేజీబీవీల్లో పనిచేసే ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయునిలు, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరూ అద్భుత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారని, అయినా ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని వాపోయారు. కేజీబీవీ ఉద్యోగులను గౌరవ ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చిన విధంగా వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి కూడా సాదారణ మహిళా ఉద్యోగుల మాదిరిగా వారికి వర్తించే అన్ని సెలవులను మంజూరు చేయాలని అదేవిధంగా వారికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డ్‌లను కూడా మంజూరు చేయాలని, ప్రతి కేజీబీవీలో వార్డెన్ పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భారీ వర్షాలతో అన్ని కోల్పోయిన మోరంచపల్లి గ్రామస్తులకు శనివారం ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ వంతు సాయంగా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వరదలతో నీట మునిగి సర్వం కోల్పోయిన మోరంచ పల్లి గ్రామస్తులైన లారీఓనర్స్ కు అలాగే గు మాస్తాలతో పాటు గ్రామంలోని చెంచులకు, ఎస్సీ కుటుంబాలకు ది కాకతీయఖని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు సాయం అందించారు.. నిరాశ్రయులైన సుమారు 60 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, అదేవిధంగా 25 కిలోల బియ్యం, కూరగాయలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా ది కాకతోయ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్ చందు నాయక్, ప్రధాన కార్యదర్శి బిల్లా అశోక్ రెడ్డి, కోశాధికారి బేతు రమేష్, సహాయ కార్యదర్శి గండి చిరంజీవి, సీని యర్ లారీ ఓనర్స్ వెంకట్రాం, పుట్ట రవి, జనగాం శ్రీనివాస్, రాజు, రమేష్, తది తరులు పాల్గొన్నారు

నిరాశ్రయులైన కుటుంబాలకు బియ్యం పంపిణీ

రూ.ఐదు లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

మొరంచపల్లి గ్రామస్తులను రూ.5 లక్షల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ కోరారు. శనివారం నిరాశ్రయులైన కొన్ని కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మోరంచపల్లి గ్రామం పూర్తిగా నీట మునగడంతో గ్రామస్తులంతా నిరాశ్రయులయ్యారని, భారీగా ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు. నలుగురు వ్యక్తులు వరదల్లో కొట్టుకపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే మొరంచపల్లి గ్రామస్తులకు ఇంటికి రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికారులు వెంటనే రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రభుత్వం మొరంచపల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, జడల రాజేశ్వరి, పోతుల పవన్, గుండారపు సాయి, మధుకర్, పీక రవి, తిరుపతి, నర్సింగ్ పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులను తక్షణమే ఆదుకోవాలి



నవతెలంగాణ-ములుగు

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కల్లు గీత కార్మికులు వృత్తిని కోల్పోయినారని తక్షణమే రాష్ట్ర విపత్తు కింద ప్రతి కుటుంబానికి రూ.50 వేల నష్టపరిహారం అందించాలని, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కోరారు. గీత కార్మికులు రోజు రెండు పూటలా తాటిచెట్లు ఎక్కితే నే తాటి చెట్లు కల్లు పారుతా యని, అటువంటిది వరుసగా గత ఐదు రోజులుగా అధిక వర్షాలు కురువడం వల్ల తాటి చెట్లు ఎక్కలేక గీత వృత్తి ని కోల్పోవడం జరిగిందని రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇస్తున్న విధంగా అధిక వర్షలా కారణంగా గీత వృత్తిని కోల్పోయిన గీత కార్మికులకు అందరికి రాష్ట్ర విపత్తు కింద ప్రతి కుటుంబానికి రూ.50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని, బీసీలకు ఇస్తున్న విధంగా ప్రతి గీత కార్మికునికి రూ.లక్ష ం పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మేడారం వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జంగా వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు మేడారంలో నష్టపోయిన రైతు, చిరు వ్యాపార బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జంగా వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మేడారంలో పరిసరాలను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. జంపన్న వాగు ఉగ్రరూపానికి పొలాలు ఇసుక మేటలు కొట్టి, వరి నార్లు కొట్టుకుపోయి నష్టపోయిన మేడారం, జంపన్న వాగు పరిసర ప్రాంతాల దగ్గరలో ఉన్న ముంపు ప్రాంతాల గ్రామాలు నార్లాపూర్, ఎల్బాక, పడిగాపురం, మేడారం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, వెంగళపూర్, గోనెపల్లి రైతు కుటుంబాలకు వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం అందించాలని తెలిపారు. అలాగే మేడారం ప్రాంతంలో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని ఒక్కో చిరు వ్యాపార కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మేడారంలో కరెంటు లేక అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్తు పునరుద్ధరణ పనులు చేయాలని తెలిపారు.

వరద బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో పలు వరద బాధితుల సహాయార్థం లాకావత్ సుమలత శనివారం రూ.30వేల నిత్యవసర వస్తువులను ఆర్థిక సహాయంగా అందించారు. ఈసందర్భంగా సుమలత మాట్లాడుతూ తన సహాయం వల్ల కొంత భరోసా కలుగుతుందన్న ఆశతో ఈసహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వరదల్లో పూర్తిగా నష్టపోయిన కుటుంబాలకు కాస్త చేయుత నివ్వడంకోసం 30 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందించినట్లు సుమలత కుటుంబ సభ్యులు తెలిపారు. రూ.30 వేల విలువచేసే నిత్యవసర సరుకులు ఇవ్వడంతో ఇచ్చే ఈచిన్న సహాయం కావొచ్చు కాని ప్రస్తుతం వారి అవసరాలకు ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని సుమలత వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి బంజారా సోదరుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరదల్లో సర్వస్వం కోల్పోయిన మండలంలోని పస్రా గ్రామానికి చెందిన లాకావత్ బిక్యా కుటుంబానికి బంజారా సోదరులు శనివారం ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని నేతాజీనగర్ గ్రామానికి చెందిన బంజారాలు ఆర్థిక చేయూతగా పస్రా వార్డ్ నెంబర్-3, ధారావత్ అన్నపూర్ణ, ధారావత్ పున్నం చందర్ ఆధ్వర్యంలో రూ.5 వేల సామాగ్రి బట్టలు, కిరాణం సామాను, 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భూక్య బద్దు, ధరావత్ పూర్ణచందర్, ఎం.సుగుణ, పూల్ సింగ్, దేశీయ్య, భీముడు, రాజశేఖర్, స్వామి, బాలు, హుస్సేన్, దాసియ్య, వెంకన్న మంకియా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయవాదుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-గణపురం

మొరంచపల్లి వరద బాధితులకు భూపాలపల్లి న్యాయవాద బృందం నష్టపోయిన 60 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1000 చొప్పున నిత్యవసర సరుకులు శనివారం పంపిణీ చేశారు మండలంలోని. కర్కపల్లి గాంధీనగర్ పాఠశాల పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ చల్లూరు మధు, సీనియర్ అడ్వకేట్ వలబోజు శ్రీనివాసాచారి, కళ్యాణ చక్రవర్తి, బల్ల మహేందర్, కందుల సుధారాణి, కనపర్తి కవిత, వెంపటి భువనసుందర్, మంగళపల్లి రాజ్‌కుమార్, మోహినుద్దీన్, రత్నంకిరణ్, మల్యాల శివ, చీర్ల అశోక్‌రెడ్డి, రావుల రమేష్, మాడిపల్లి రజనీకాంత్‌లు పాల్గొన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-తాడ్వాయి

విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగిపోయి మేడారం పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిపిఓ వెంకయ్య ల ఆదేశాల మేరకు తాడ్వాయి మండల ఎంపీఓ శ్రీధర్ స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ లు గత రెండు రోజుల నుండి ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారు. నాలుగు ట్రాక్టర్లు, ఒక జెసిబి, రెండు డోజర్లు, 50 మంది దినసరి కూలీలతో మేడారం వ్యాప్తంగా చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న పారిశుధ్యాన్ని ముమ్మరంగా గత రెండు రోజుల నుండి తొలగిస్తున్నారు. నీటి ప్రవాహానికి కొట్టుకొచ్చిన చెత్త చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లిస్తున్నారు. మంచినీటి బావుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నారు.రోడ్లన్నీ ఒండ్రుమట్టితో నిండిపోయి జారుతుండడంతో జేసీబీల సహాయంతో క్లీన్ చేస్తున్నారు. వరద ప్రవాహ వేగానికి కొట్టుకొని వచ్చి, రోడ్లకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగిస్తున్నారు. మేడారం దాని పరిసర ప్రాంతాలలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పారిశుధ్య పనుల్లో సిబ్బంది



నవతెలంగాణ-గోవిందరావుపేట

సమ్మెలో ఉన్నప్పటికీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదన్న మానవతా ధృక్పథంతో శనివారం విధులు నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ జేఏసీ అధ్యక్షుడు తండా కుమారస్వామి తెలిపారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురవడం వలన మండల గ్రామ పంచాయతీ సిబ్బంది గత 24 రోజులుగా ధర్నా లో పాల్గొనడం జరగుతుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది భారీ వర్షాలు కురవడం వలన గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తూ వరద వచ్చిన ప్రాంతాల లో బ్లీచింగ్ క్లోరినేషన్, సంటన్సన్ వేయడం జరగింది. ఈయొక్క కార్యక్రమం గత 4రోజులుగా చేయడం జరగిందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు, వెంకన్న, ప్రధానకార్యర్శి, దుస సతీష్, రాజు, రాజయ్య, చంద్రశేఖర్, సీతయ్య, జితేందర్, లక్ష్మి సమాక్క, సరమ్మ, ఉప్పలయ్య, సంజీవ రెడ్డి, సాంబయ్య, అశోక్, శివ, అలెగ్జాండర్ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

వోయిస్తుల వారోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండామహాదేవపూర్ ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. అదేవిధంగా సరైన ధృవీకరణ లేని వాహనదారులకు జరినామా విధించారు. ఈతనిఖీల్లో స్థానిక సివిల్,సీఆర్పీ పోలీసులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు అండగా బీఎస్పీ : వెంకటస్వామి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జీపీ కార్మికులకు బీఎస్పీ పార్టీ అండగా నిలుస్తుందని నియోజకవర్గ ఇంచార్జి డా.తాళ్ళపల్లి వెంకటస్వామి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంతో 24రోజుకు చేరింది. ఈక్రమంలో బీఎస్పీ పార్టీ మద్దతు తెలుపుతూ వంటావార్పును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేసి కారోబార్, బిల్ కలెక్టర్, సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పెండింగ్ బిల్లును తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, ఉపాధ్యక్షులు నల్ల రమేష్, మహిళ అధ్యక్షురాలు గంగారపు రజిని, ప్రధాన కార్య దర్శి జీడి యాకుబ్, మండల అధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

బాణాల రాజన్న

నవతెలంగాణ-నరసింహులపేట

వ్యవసాయ రంగంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న శనివారం విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1948 కనిస వేతన చట్టపకారం ప్రతి రెండు సంవత్సరపు ఓసారి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలి, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఏండ్లు గడుస్తున్న నేటికీ చట్టాన్ని సవరించలేదు మండలంలో వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 250 రూపాయల నుండి 300 వరకు ఇస్తున్నారు అయినా లేబర్ అధికారులు రెవిన్యూ అధికారులు కనిస వేతనాల చట్టాన్ని అమలు చేయడం లేదు ఇప్పటికైనా అధికారులు కదిలి చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు వెంకటమ్మ రాములమ్మ లక్ష్మి మన అమ్మ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర

నవతెలంగాణలి-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని ఎన్నికల్లో బిజెపి, భారత రాష్ట్ర సమితి పార్టీలకు చరమగీతం తప్పదని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో పర్యటించి గ్రామంలో నిర్మించిన 32 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు పనులు కాక మధ్యలోనే నిలిపివేశారు. అందువల్ల అక్కడ పశువులు ఉన్నాయని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఇద్దరూ ఉన్నా కూడా ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని ఆమెఅన్నారు. భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతూ ఇద్దరు తరచూ పేపర్లకు ఎక్కుతున్నారన్నారు. కడియం, తాటికొండ అభివృద్ధి ఎక్కడ చేశారో చూపాలని ఆమె విమర్శించారు. రోజు రోజుకు కెసిఆర్ ప్రభుత్వం పాలనపై ప్రజలువిసిగిపోయారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటారని ఆమె వివరించారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా కలవచ్చు అన్నా రు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో డాక్టర్ తాటికొండ రాజయ్య పనులు అప్పగించడంతో ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదని అయిన పనులు కూడా అవినీతి జరిగాయని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, లింగాజి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, యూత్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు పురుషోత్తం వల్లాల తదితరులు పాల్గొన్నారు.

కుందారం కొత్త బ్రిడ్జిమోక్షం ఎప్పుడో..?

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాలాలు మారుతున్నప్పటికి ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో జనగామ-పాలకుర్తి ప్రధాన రహదారి పై కుందారం కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నేటి వరకు మోక్షం లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర విమర్శించారు. శనివారం మండలంలో పర్యటించి భాదిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యశ్వంతపూర్‌వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పటేల్ గూడెం-కుందారం గ్రామాల మధ్యలో లెవల్ కావేజ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లుట్ల క్రాస్ రోడ్ నుండి కుందారం వెళ్లే మార్గంలో కొత్త బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి చాలా సంవత్సరాల నుండి వర్షాకాలంలో వరదలతో ఉప్పొంగి పోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలామంది వాగులో గల్లంతయినారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురైనారు వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకొని కొత్త బ్రిడ్జిని మంజూరు చేయాల్సిందిగా మండల ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసిలు భిక్షపతి, రజిత ఉపేందర్, మాధవి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, దీలిప్ రెడ్డి, సదానందం, రాజు, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ సీనియర్ నాయకులు యువజన నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

బొల్లం దాసు మరణం ఉద్యమానికి తీరని లోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఏసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసి అయిన బొల్లం దాసు నిన్న జరిగిన అమరజీవి ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభలో పాల్గొని రాత్రి తెల్లవారుజామున రెండున్నర గంటల ప్రాంతంలో మరణించారు. వారి మరణం ఏసిరెడ్డి నగర్ అభివృద్ధికి అలాగే సిపిఎం ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి అన్నారు. ఈరోజు ఉదయం ఏసిరెడ్డి నగర్‌లోని వారి ఇంటి వద్ద వారి భౌతికకాయాన్ని సందర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సందర్శించి పూలమాలవేసి ఎర్రజెండా కప్పి అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అధ్యక్షతన జరిగిన సంతాప సభా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో అనేకమంది వ్యక్తులు పుడతా ఉంటారు చనిపోతూ ఉంటారు.అది సహజమైనప్పటికిని సమాజం కోసం నలుగురి కోసం ఆలోచించి పని చేసే వ్యక్తులు మాత్రమే చిరస్మరణీయులు అవుతారని అలాంటి వారిలో బొల్లం దాసు ఒకరని తెలిపారు. 2003 సంవత్సరంలో నిలువ నీడలేని పేదలంతా సూర్యాపేట రోడ్డు గల దేవాలయాల భూమిలో గుడిసెలు వేసుకుంటే నాటి నుండి నేటి వరకు ఆఇండ్ల స్థలాల పోరాటంలో చురుకుగా పాల్గొన్నాడని విచ్ఛిన్న శక్తులు గుడిసవాసులు ఐక్యతను దెబ్బతీసి రాజకీయ లబ్ది పొందాలని చూసిన సందర్భంలో నికరంగా సిపిఎం పక్షాన నిలబడి గుడిసె వాసులందరికీ డబుల్ బెడ్ రూములు వచ్చేవరకు పాటుపడ్డాడు అని తెలిపారు.అలాగే వారి కుటుంబ సభ్యులందరినీ పార్టీలో పనిచేసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఎసిరెడ్డి నగర్ కాలనీ వాసులందరూ బొల్లం దాసు నిజాయితీ నిడంబరతను ఆదర్శంగా తీసుకొని కాలనీ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని ఈసందర్భంగా అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి రాపర్తి రాజు సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు చెంచు విజేందర్ సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన ఆలేరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు గళ్ళ శ్రీపాలిటీ మరియు నల్ల మహిపాల్ రెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం మాకు ఉండబడినటువంటి రెండు బర్రెలు రోజువారిగా రాత్రిపూట కట్టేసి మేత వేసి పండుకుంటామని అన్నారు. తెల్లవారి లేచి చూసేసరికి విద్యుత్ తీగలు తెగి బర్రెల మీద పడడంతో విద్యుత్ శాఖ గురై అక్కడికక్కడే రెండు బర్రెలు మృతి చెందాయన్నారు. ఒకొక్క బర్రెకు 50 వేల రూపాయల విలువ ఉంటుందని మేము వాటితో పాలు పిండుకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. నేడు రెండు బర్రెలు చని పోవడం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే అని తెలిపారు. నష్టాన్ని ప్రభుత్వం అధికారులు స్పందించి మాకు నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

చింతలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ కందకట్ల సోమశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన కుమారుడు, కోడలు లయన్ డాక్టర్ మణిరత్నం, డాక్టర్ గాయత్రీ ఆధ్వర్యంలో (కారుణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్) వైద్య మిత్ర బృందం సహకారంతో దత్తత గ్రామమైన చింతలపల్లిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రీజినల్ చైర్మన్ శారదా, జోన్ చైర్ పర్సన్ వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ కిరణ్ కుమార్‌లు వైద్య శిబిరాన్ని సందర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికీ మెరుగైన వైద్యం, మందులు ఇచ్చినందుకు అధ్యక్షులు సోమశేఖర్, కోడలు-కుమారుడు మణిరత్నం,గాయత్రి, వైద్య బందాన్ని అభినందించారు. సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు వైద్యసేవ చేయడం సం తోషాన్ని కలిగిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ సభ్యులు వనం మోహన్,పారిపల్లి శ్రావణ్ కుమార్, చిలుకమారి రామచంద్రయ్య, కూరపాటి సోమయ్య, చిలుకమారి భాస్కర్,బైరిసతీష్, హిరాధర్, కోట సతీష్, నిర్వహణ కమిటీ సభ్యులు కందకట్లసులోచన,బైర్ిశైలజ,కందకట్ల సుకుమార్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటిలో చోరీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

తాళం వేసిన ఇంటిలో చోరీ జరిగిన సంఘటన శనివారం మండలంలోని చినరంచల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండెని సత్తెమ్మ భర్త చనిపోవడంతో ఇంటిని వదిలి వేరే ఇంటిలో ఉంటున్నారు ఇదే అదునుగా భావించిన దొంగలు రాత్రి ఇంటి తాళాలను పగలగొట్టి బీరువా తాళాలను పగలగొట్టి అందులో ఉన్న 35 వేల రూపాయలను ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపారు. ఈ సంఘటనను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పోలీసులు తమకు న్యాయం చేయాలని బాధితురాలు తెలిపారు.

ఘనంగా పీర్ల పండుగ వేడుకలు







నవతెలంగాణ-నరసింహులపేట

మొహరం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త ముహమ్మదుగారి మనమళ్ళు హసన్, హుసేన్‌ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటారు, కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గుండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతువులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా ఫత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్దీ ఈ పండుగను ఆచరించే ముస్లిముల సంఖ్య తగ్గుతోంది. ఊదు వేయందే పీరు లేవదు. ఊదు అంటే సాంబ్రాణి పొగ. పీరమ్మ, పీరు సాయిబు అనే పేర్లు తెలుగునాట ప్రసిద్ధి. మండల కేంద్రం తోపాటు రామన్నగూడెం, ఈ పీర్ల పండుగ వేడుకలు ఘనంగా ముస్లిం, హిందువులు వాడవాడనా గ్రామ గ్రామాలలో నిర్వహిస్తున్నారు

లింగాలఘనపురం : హిందువుల, ముస్లింలు ఐక మత్యానికి నిదర్శనం ప్రతీక మొహరం పండుగ గాఅని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండల కేంద్రంలో మొహరం పండుగను పురస్కరించుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనాపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర పీర్ల లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మండల మహిళ అధ్యక్షురాలు భారతి రాజిరెడ్డి,జిల్లా నాయకులు లింగాజీ, భీమా రాజు,అంజనేయులు, ఉప్పలయ్య, నాగభూషణం,బగుమహర్షి,రాజు నర్సింహులు, సీనియర్ అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : తెలుగు నాట గ్రామీణ ప్రాంతాల్లో పీర్లను డప్పులతో ఈలలతో ఊరేగిస్తూ నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ తెలంగాణ ప్రాంతంలో అంగరంగ వైభవంగా నిర్వహించే మొహరం పండుగకు స్థలం కేటాయించాలని అమ్మపురం గ్రామానికి చెందిన గుగులోతు రంష గుగులోతుయాకూబ్, గుంటుక వెంకన్న, డొనుక సోమయ్య, ఎస్కే యాకూబ్ లు అన్నారు శనివారం మండలంలోని అమ్మపురం గ్రామంలో పీర్ల పండుగ వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కులాలకు మతాలకు అతీతంగా కొలిచే మొహరం వేడుకలకు సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2014 సంవత్సరంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అప్పటి సర్పంచ్ మామిండ్ల రమేష్, ఎంపీటీసీ కొత్తూరు యాకలక్ష్మి బ్రహ్మయ్య పీరీలను నెలకొల్పేందుకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని వారి తర్వాత ఎన్నికైన నూతన పాలకవర్గం పట్టించుకోకుండా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని వారు తెలిపారు ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి మొహర్రం పీరీల పండుగకు స్థలం కేటాయించాలని వారు కోరారు.

మహబూబాబాద్ : మొహరం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో పవిత్రమైన మొహరం పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని పీర్ల ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య,మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ రమేష్ నాయక్,మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, ఫరూక్ తదితరులు ఉన్నారు.

పెద్దవంగర : మండలంలో కుల, మాతాల కతీతంగా శుక్రవారం రాత్రంతా మొహర్రం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. పలు గ్రామాల్లో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తెలవారుజామున మొహర్రం వేడుకల్లో భాగంగా పీర్ల సవారీతో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపొడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకున్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ ముస్లీం సోదరులకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు.

దేవరుప్పుల : హిందూ ముస్లింల సమరస్యానికి మొహరం పండుగ ప్రత్యేకమని స్థానిక ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం పేర్కొన్నారు. శనివారం మొహరం పండుగను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో పురవీధుల గుండా పీర్లను ఊరేగించగా భక్తులు ముక్కులు చెల్లించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సీతారాంపురం గ్రామంలో ఎంపీ కుటుంబ సభ్యులతో కలిసి పీర్లకు డట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు, హిందూ ముస్లింల ఐక్యతకు పీర్ల పండుగ ప్రత్యేకత నిలుస్తుందని తెలిపారు. మొహరం వేడుకలలో త్యాగాలు చేసిన అమరులను స్మరించుకోవడం ఆనవాయితీ అని అన్నారు. కులమతాలకు అతీతంగా అరబిక్ క్యాలెండర్ ప్రకారం మొహరం పండుగ తోటే నూతన సంవత్సరం మొదలవుతుందని తెలిపారు. పీర్ల పండుగ చివరి రోజున పలువురు పలు వేషధారణలో చూపర్లను అలరించారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి బస్టాండ్‌ను పునరుద్ధరించండి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిరోజు పాలకుర్తికి హనుమకొండ, జనగామ, తొర్రూరు,వరంగల్, తిరుమలగిరి నుండి పదుల సంఖ్యలో బస్సులు దాదాపు 60 ట్రిప్పుల వరకు తిరుగుతాయి. సరియైన బస్టాండు సౌకర్యం లేకపోవడంతో రోడ్డు, కూడలిలో ప్రయాణికులు నిలబడడం వల్ల వర్షానికి,ఎండకు వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంటున్నది. 1988లో అప్పటి ఎమ్మెల్యే నెమరుగొమ్ముల యతి రాజారావు కాలంలో బస్టాండు ప్రారంభించబడింది. కొంతకాలం బస్టాండ్‌లోకి బస్సులు ప్రయాణికులతో సందడిగా సాగింది. తరువాత బస్టాండు నిర్వహణ అధికారులు పట్టించుకోకపోవడంతో బస్టాండ్‌లోకి బస్సులు రావడం తగ్గిపోయింది.ఇటువంటి సమస్యను అధిగమించుటకు గతంలో పాలకుర్తిలో ఎస్సైగా పనిచేసిన ఉస్మానాలి కొంత కషిచేసి బస్టాండ్ లోని పరిసరాలను శుభ్రం చేయించి బస్సులు బస్టాండ్లో నిలబడే విధంగా ప్రయత్నం చేశారు. నాటి నుండి గత ఆరు, ఏడు సంవత్సరాలగా మధ్యాహ్నం పూట బస్సులు లంచ్ టైంలో సేద తీరుటకు మాత్రము బస్టాండుకు వస్తున్నాయి. బస్టాండ్‌లో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు బస్టాండుకు రావడం లేదు. బస్టాండ్‌లో ఉన్న సిమెంటు బల్లలు కొన్ని విరిగిపోగా మిగతావి అపహరణకు గురైన అని ప్రజలు చెబుతున్నారు. ప్రస్తుతము బస్టాండు మధ్యాహ్నం పూట పంచాయతీలకు, సాయంత్రం మందుబాబులకు నిలయంగా మారిందని జనం వాపోతున్నారు. బస్టాండు వసతి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైననే నిలబడడంతో రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు నెలకొంటున్నాయి. ఇప్పటికైనాను బస్టాండ్లో ప్రయాణికులకు సౌకర్యవంతగా కూర్చోవడానికి బల్లలు, కరెంటు సౌకర్యం, ఉన్న మరుగుదొడ్లను ఆధునికరించి సరియైన వసతులు కల్పించినట్లయితే ప్రయాణికులు బస్టాండ్ కువచ్చే అవకాశం ఉన్నది. ప్రభుత్వము తగు చర్యలు తీసుకొని బస్టాండును పునరుద్ధ పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



వెంటనే బస్టాండ్‌ను ఆధునికరించాలి : కడుదుల ప్రభాకర్,

పాలకుర్తిలోని బస్టాండుప్రస్తుతం నిర్వీర్యంగా మారింది. రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులు పాలకుర్తి గుండా వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తారు. బస్టాండు జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్నను అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా ఎవరూ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఇకనైనను ప్రభుత్వం వెంటనే చర్యలు చర్యలు తీసుకొని ప్రయాణికులకు ఉపయోగంలోకి తేవాలి.

మంత్రి ఇలాఖాలో సరైన బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటు :


చిట్యాల సోమన్న సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు

ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల మీద లేదు. 20 రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల సందర్భంగానైనను బస్టాండు పునరుద్ధరణ గుర్తుకు గుర్తుకు రాకపోవడం శోచనీయం. బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైనఎండ ,వానలో నె రోజు నిలబడ వలసి వస్తుంది వస్తుంది.ప్రస్తుతం బస్టాండ్ ఏమో మందుబాబులకు అడ్డగా మారింది. ఇప్పటికైనా స్థానిక మంత్రి చొరవ తీసుకొని బస్టాండును ఆధునిక హంగులతో పునరుద్ధరించాలి.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మొద్దునిద్ర వీడండి : బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పల్లె నిద్రంటూ ఎమ్మెల్యే రాజయ్య, టిక్కెట్టు కోసం కడియం తపన తప్ప, వారం రోజులుగా కురిసిన వర్షాలకు ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో ఇద్దరూ అధికార పార్టీ నేతలు వైఫల్యం చెందారని ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ ధ్వజమెత్తారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంతటా వారం రోజులుగా కురుస్తున్న విపరీతమైన వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి, పంట నష్టమే కాకుండా వరదల్లో కొట్టుకుపోయి చనిపోయిన, ఆచూకీ లభ్యం కాక, మరోవైపు రహదారులు ధ్వంసమై ప్రజలు రాకపోకల అంతరాయం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈక్రమంలో నియోజకవర్గ పరిధిలో అనేక చోట్ల పర్యటించినట్లు తెలిపారు. ఈ అస్తవ్యస్తమైన పరిస్థితులకు అధికార బీఆర్ఎస్ నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా అధికార ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నష్టపోయిన ప్రాంతాలకు వెళ్లకుండా పరిశీలించకుండా తక్షణ చర్యలు చేపట్టకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత కాంగ్రెస్ పాలనలో నిర్మించిన రోడ్లు ఉన్నాయని, కొత్తగా వేసిన రోడ్లు ఏమి లేవన్నారు.రఘునాథపల్లి మండల పరిధిలో బానాజీపేట, శ్రీమన్నారాయణపురం, కంచనపల్లి, కుర్చపల్లి, సోమరాజు పల్లి, ఎంబీ తండా, మాదారం, దాసన్నగూడెం మేకల గట్టు, చిల్పూర్ మండలం వెంకటాద్రి పేట, కృష్ణాజి గూడెం, ఫతే పూర్, తాటికొండ, పల్లగుట్ట, జాఫర్ ఘడ్ మండలం దివిటీ పల్లి, తమ్మడపల్లి, ఒబులాపూర్, హిమ్మత్ నగర్, సూరారం, తీగారం, లింగాల ఘన్ పూర్ మండలం కుందారం బ్రిడ్జి, పటేల్ గూడెం, స్టేషన్ ఘన్‌పూర్‌లో విశ్వనాథ పూర్, తానేదార్‌పల్లి, కొత్తపల్లి, ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామంలో కల్వర్టులు హైలెవల్ మార్చాలని, జాతీయ ప్రధాన రహదారి సమీపంలో ఉండి రాంపూర్ గ్రామప్రజలు మూడు రోజులు జల దిగ్బంధం నుండి బయటకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్ళవలసి వచ్చిందన్నారు. మొత్తంగా 27కు పైగా కల్వర్టులు అధునాతమైన పద్ధతిలో చేస్తే తప్ప ఈ తిప్పలు తప్పవన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అధికార నేతలు బయటికి వచ్చి సమస్యల్ని పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రజలంతా ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులుబేతి జయపాల్ రెడ్డి, నర్సింహ, కోల శ్రీనివాస్, అప్పని సంపత్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



అధికార పార్టీ అండతో సైదా వారి కుంట కబ్జా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి కోట్లు విలువ చేసే సైదావారి కుంటను అధికార పార్టీ అండదండలతో కబ్జాకు పాల్పడినట్లు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, వరంగల్ వెస్ట్ నియోజక వర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ ఆరోపించారు. పేద ప్రజల ఇంటి నిర్మాణం కోసం కొద్ది స్థలంలో ఇంటి నిర్మాణం చేపడితే ఊరుకొని ప్రభుత్వ అధికారులు నేరుగా అధికార ముసుగులో నియోజక వర్గ బడా నేతల కనుసన్నల్లో మాత్రంచేస్తే పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికారులు స్పందించి అక్రమంగా ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోకోల శ్రీనివాస్, సంపత్ రెడ్డి, మల్లేష్, రాము, సోమయ్య రఘు, శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

అంబేద్కర్ కాలనీ 6వ వార్డుకి చెందిన మున్సిపాలిటీ సిబ్బంది మంగళపెల్లి దొడ్డికాడి రాములు ప్రమాదశాత్తు బైక్ ఢీకొనగా తీవ్ర గాయాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రాములును జడ్పిటిసి, జెడ్‌పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం మంగళపెల్లి ఇరుగు రవి అనారోగ్యంతో మరణించగా రవి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తొర్రూరు జడ్పీటీసీ-జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, మంగలపెల్లి స్వామి, పల్ల వెంకన్న, దొడ్డికాడి యాకయ్య, బందు యాకన్న బంధువులు పాల్గొన్నారు.

ఆగస్టు 2న సీరోల్‌లో సామాజిక చైతన్య యాత్ర

నవతెలంగాణ-మహబూబాబాద్

సంగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడి అమరులైన నాయకుల యాదిలో పేరుతో నిర్వహించే సామాజిక చైతన్య యాత్ర ఆగస్టు రెండు నుంచి 18 వరకు కొనసాగుతుందని కేజీ కేఎస్ మానుకోట జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న తెలిపారు.శనివారం సిరోలు మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సీరోల్ ప్రారంభమయ్యే ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ కేజీ కేసు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పాల్గొంటారని వెంకన్న తెలిపారు. అగష్టు2 బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి 18 న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు జరిగే ఈ యాత్రలో అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లుగీత వృత్తిలో ఉపాధి-ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తామని, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన బొమ్మగాని దర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్లమల్సూర్, దేశిని చిన్న మల్లయ్య పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేళ్ళి బుచ్చి రాములు, బైరు మల్లయ్య, గండు ఐలయ్య, చలమల్ల వీరస్వామి, మంద రాములు తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు సాగుతాయన్నారు. పూలే, సావిత్రి బాయి పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, సాహు మహరాజ్, అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేస్తా ఉన్నారు. నాడు రాక్షసుల నుండి తాటి వనాన్ని రక్షించిన కంఠ మహేశ్వరుడు నేడు కల్లుగీసే కత్తిని వదిలి ఖడ్గం చేతబట్టి గోల్కొండ కోటను జయించి పరిపాలన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికు లను రాజకీయ పార్టీలకతీతంగా ఐక్యం చేసి హక్కుల కొరకు పోరాడుతా మన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ పోగుల వెంకన్న, సారకల్లు గౌడ్ పోగుల గోవర్ధన్, సొసైటీ అధ్యక్షులు గవిని వెంకన్న, నందరపు వెంకటనారాయణ, కొల నాగ రాజ్, గవిని మధు, బొల్లికొండ నాగన్న, జలగం వెంకన్న, వంగల సత్యం, గవిని శ్రీను, పాల్గొన్నారు

31న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 31న నిర్వహించే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కుంట ఉపేందర్ పంచాయితీ సిబ్బందిని కోరారు. శనివారం జగన్నాథం భవనంలో ధర్మారపు సుధాకర్ అధ్యక్షతన తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ %ఁ% వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామల్లో పారిశుద్ధ కార్మికుల్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది పనిచేస్తున్నారని, ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చాలా దుర్మార్గామని విమర్శించారు. అనేక సంవత్సరాల నుంచి గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నటువంటి కార్మికుల పైన ప్రభుత్వం వివక్షత చూపించడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు రోజు రోజుకి నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుంటే వచ్చే వేతనాలు సరిపోక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, జీవో 51 రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోతే కలేక్టర్ ధర్నాతో పాటు సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బి. అప్పిరెడ్డి, జిల్లా నాయకులు జానీ, మజూర్ ఆలీ, వీరన్న, లతీఫ్, లచ్చయ్య, యాదగిరి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మానుకోట ట్రాఫిక్ ఎస్ఐగా శ్యాంసుందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐగా పి.శ్యాంసుందర్ నియామకం అయ్యారు మేరకు శనివారం శ్యాంసుందర్ బాధ్యతలు స్వీకరించి ఎస్పి శరత్ చంద్ర పవార్ను కలిశారు. శ్యాంసుందర్ 1984 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తు పదోన్నతులు పొందుతూ శాయంపేట,పరకాల, ఇంతేజార్గంజ్, ఖానాపూర్, ఏటూరునాగారం, డోర్నకల్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

నూతన ఎస్సై కలిసిన పలు సంఘ నాయకులు

నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గండ్రాతి సతీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందజేసిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ హ్యూమన్ రైట్స్ డివిజన్ చైర్మన్ గుండాల బిక్షం తో పాటు తదితరులు సాల్వతో సత్కరించారు

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి : కెవిపిఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాద్యులను చేస్తూ మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని నగ్నంగా నడిపించిన వారు మనకు పాలకులు అవుతారా అని ప్రశ్నించారు. 60 ఏళ్లుగా పాలంచిన గత ప్రభుత్వాలు ఏం చేశాయని ప్రశ్నించే మోడీ ఈ పదేళ్ల కాలంలో ఏం చేయకపోగా పరిపాలనను అడ్డం పెట్టుకొని దేశాన్ని నగ్నంగా నడి బజారులో నిలబెడుతున్నాడని అన్నారు. కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్, పేరుతో వెబ్ సిరీస్ లు నిర్మించి వాటిని వెనకుండి నడిపించిన బిజెపి, మోడీకి ఇప్పుడు మణిపూర్ ఫైల్స్ పై సినిమా నిర్మించే దమ్ముందా అని ఆయనా ప్రశ్నించారు. మణిపూర్ ఘటనలు బయటికి రాకుండా ఇంటర్నెట్‌ను నిలిపివేయడం సిగ్గుచేటు అన్నారు.వెంటనే మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నారు. మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మత మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేసిన బీజేపీ ఇప్పుడు కులాలతోపాటు జాతుల మధ్య పంచాయతీ పెట్టించి రాజకీయాలు చేయడం పాలకుల నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించి. కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, జిల్లా మాజీ సహాయ కార్యదర్శి చీపిరి యాకయ్య, మందుల మహేందర్, నూనె శ్రీనివాస్, చేపూరి గణేష్, పాక నాగార్జున, కొమ్ము శ్రీనివాస్, వెంపటి మహేందర్, రామాచారి,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తీజ్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలు అందరూ ఒకేసారి తీజ్ పండుగను జరుపుకోవాలని టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ హతిరాం నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 04-08-2023 శుక్రవారంఘుంవు గాళేరో, 05న శనివారం తీజ్ బోయేరో, 06 ఆదివారం బోరడీ తీజ్, 11శుక్రవారం ఢమోళీ తీజ్, 12 రెండవ శనివారం గట్‌గోర్ తీజ్, 13 ఆదివారం కడావ్ తీజ్, తీజ్ నిమజ్జనం జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్, టిఎస్ టిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రంగన్న నాయక్, టీఎస్ సిపిఎస్ఇయు మండల అధ్యక్షులు భానోత్ రవీందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అజ్మీర దేవోజి నాయక్, టీఎస్ టిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామారావు, మల్సూర్ నాయక్, భగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-నరసింహులపేట

ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకొని మెరుగైన సమాజం కోసం యువత కృషి చేయాలని స్థానిక తహసిల్దార్ వివేక్ పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దనాగారం గ్రామంలో శనివారం గ్రామ ప్రజలు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని పోలింగ్ సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. నోడల్ అధికారి షణ్ముఖ కుమార్ మాట్లాడుతూ 23న ఆత్మకూరు ఉప ఎన్నికకు పోలింగ్ జరుగుతుందని ఓటు హక్కు ఉందని తమ ఓటును నమోదు చేసుకుని తప్పనిసరిగా వినియోగించుకోవాలని తాసిల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్. బిఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరి రెడ్డి. గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.